Title Code:T/TG/2024/0625/0392/884

# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 10

బుధవారం, ఆగస్టు 13, 2025

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## సుప్రీంకోర్టులోనూ వీధికుక్కల సంచారం: ధర్మాసనం సీరియస్



న్యూఢిల్లీ: దేశరాజధానిలో వీధికుక్కల స్వైరవిహారంతో విసిగిపోయిన సర్వోన్నత న్యాయస్థానం వాటిని షెల్టర్లకు తరలించాలని ఆదేశాలిచ్చిన మరుసటిరోజే మరోసారి వాటి ప్రస్తావన తెచ్చింది. సుప్రీంకోర్టు ప్రాంగణంలోనూ వీధికుక్కల బెడద ఎక్కువగా ఉందని అసహనం వ్యక్తంచేసింది. మిగిలిపోయిన ఆహారాన్ని మూతలున్న చెత్తబుట్టలో పడేయకుండా కోర్టుకాంప్లెక్స్‌లో ఎక్కడపడితే అక్కడ పడేయడంతో ఈ సమస్య తీవ్రతరమైందని ఆగ్రహం వ్యక్తంచేసింది.

# రహదారులతో ఉపాధి, ఆదాయం

**రాష్ట్రంలో రూ.వేల కోట్లతో రహదారుల అభివృద్ధి: డిప్యూటీ సీఎం భట్టి**

**తెలంగాణ రైజింగ్‌లో కాంట్రాక్టర్లు భాగస్వాములు కావాలి**

**గత ప్రభుత్వం రూ.45 వేలకోట్ల అభివృద్ధి పనుల బకాయిలను వారసత్వంగా ఇచ్చింది**




హైదరాబాద్: రాష్ట్రంలో రహదారుల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, వేల కోట్ల రూపాయలతో రహదారులను నిర్మించాలని నిర్ణయించినట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చెప్పారు. రహదారుల నిర్మాణంతో పరిశ్రమలు పెరిగి తద్వారా మన రాష్ట్ర యువతకు ఉపాధి, ఆదాయం సమకూరుతుందన్నారు. తెలంగాణ రైజింగ్‌లో కాంట్రాక్టర్లు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ (హామ్) పద్ధతిలో రహదారులు నిర్మించడానికి కేబినెట్ ఆమోదం తెలిపిందని చెప్పారు. దీనిపై మంగళవారం హైటెక్స్‌లో జరిగిన ఇంజనీర్లు, కాంట్రాక్టర్లు, బ్యాంకర్ల అవగాహన కార్యక్రమంలో భట్టి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, సీతక్క, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు తదితరులు పాల్గొన్నారు. పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో 7,947 కి.మీ. మేర, రోడ్లు భవనాల శాఖ ఆధ్వర్యంలో 5,190 కి.మీ. మేరకు రోడ్లు అభివృద్ధి చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిపారు. కేబినెట్ ఆమోదించిన రోడ్డు పనులకు త్వరితగతిన టెండర్లు పిలిచి పనులు ప్రారంభించాలని చెప్పారు. కాంట్రాక్టర్ల ఇబ్బందులను అధిగమించే ప్రయత్నం చేస్తామని

(మిగతా 2వ పేజీలో)





# 72 గంటలు హై అలర్ట్..

## సీఎం రేవంత్ ఆదేశాలు

- భారీ వర్షానికి నీటమునిగిన వరంగల్‌లోని ప్రధాన రహదారి
- 3 రోజులు ప్రభుత్వ ఉద్యోగుల సెలవులు రద్దు
  భారీ వర్షసూచన నేపథ్యంలో సీఎం ఆదేశాలు
- స్కూళ్లు, కాలేజీలకు సెలవులపై కలెక్టర్లు నిర్ణయం తీసుకోవాలి..
- ఐటీ ఉద్యోగులకు వర్క్ ఫ్రమ్ హోమ్ ఇచ్చేలా చూడాలి
- క్లౌడ్ బరస్ట్‌ను సైతం ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలి..
- ఎక్కడా ప్రాణ,ఆస్తి నష్టం జరగడానికి వీల్లేదు
- హెలికాప్టర్లు, అంబులెన్సులు,మందులు అందుబాటులో ఉంచాలి
- హైదరాబాద్‌లో హైడ్రా అప్రమత్తంగా ఉండాలి..
- వరద ముంపు బాధితుల ఫిర్యాదులు పరిష్కరించాలి..
- కలెక్టర్లతో సీఎం రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్

హైదరాబాద్: రాష్ట్రంలో మూడు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ప్రభుత్వం అప్రమత్తమైంది. మూడు రోజుల పాటు అధికారులు, ఉద్యోగులు, ఇతర సిబ్బంది సెలవులను రద్దు చేసింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ మేరకు అధికారులను ఆదేశించారు. పోలీసు ఉన్నతాధికారులు కూడా ఆన్‌డ్యూటీలో ఉండాలన్నారు. హైదరాబాద్‌తో పాటు వరద ప్రభావం ఎక్కువగా ఉండే జిల్లాల్లో అప్రమత్తంగా ఉండాలని, ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని సూచించారు. ముంపు ప్రాంతాల్లో ప్రజలను

(మిగతా 2వ పేజీలో)

### కృష్ణాకు పోటెత్తుతున్న వరద

శ్రీశైలం 4 గేట్లు, సాగర్ ప్రాజెక్టు 18 గేట్లు ఎత్తివేత





## రేవంత్‌ను సీఎం చేశారుగా: రాజగోపాల్‌రెడ్డి

మా అన్నదమ్ములిద్దరికీ మంత్రి పదవి ఉంటే తప్పేంటి?

పార్టీలో చేర్చుకునేటప్పుడు సమీకరణాలు ఎందుకు గుర్తుకు రాలేదు

మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

# సభలో కొనసాగిన సవరణ సమరం

మింతా దేవి టీషర్టులతో ప్రియాంక, ఆర్. సుధ

విపక్షాల నినాదాలు, విమర్శలతో స్తంభించిన పార్లమెంట్

ఆందోళనల నడుమే పలు బిల్లులకు మోక్షం..



న్యూఢిల్లీ: బిహార్‌లో ఓటరు జాబితా సమగ్ర సవరణ(ఎస్ఐఆర్) అంశం మరోమారు పార్లమెంట్‌ను కుదిపేసింది. కొన్ని బిల్లులకు మోక్షం లభించడం మినహా సభలో కీలక అంశాలేవీ చర్చలకు నోచుకోలేదు. ఎస్ఐఆ ర్‌పై చర్చ జరపాలన్న డిమాండ్ నుంచి విపక్ష సభ్యులు మొండిపట్టు పట్టడంతో పలు మార్లు వాయిదాల తర్వాత లోక్‌సభ, రాజ్యసభలు ఆగస్ట్ 18వ తేదీకి వాయిదా పడ్డాయి. స్వాతంత్రదినోత్స వేడుకలను పురస్కరించుకుని పార్లమెంట్ ఉభయసభల్లో సభా కార్యక్రమాలకు ఆగస్ట్ 13 నుంచి 17వ తేదీదాకా తాత్కాలిక విరామం ఇచ్చారు. లోక్‌సభ మంగళవారం ఉదయం ప్రారంభంకాగానే

(మిగతా 2వ పేజీలో)



### బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి

# ‘గృహ నిర్బంధం’

- రాంచందర్‌రావును హౌస్ అరెస్టు చేసిన ఓయూ పోలీసులు
- పెద్దమ్మ గుడికి వెళ్లకుండా రాంచందర్‌రావును అడ్డుకున్న పోలీసులు
- కేంద్రమంత్రి బండిసంజయ్, ఎంపీ డీకే అరుణ మండిపాటు



## సీబీఐకి ‘గట్టు’ దంపతుల హత్యకేసు

మళ్లీ దర్యాప్తు చేయాలని సీబీఐకి సుప్రీంకోర్టు ఆదేశం

పిటిషనర్ గట్టు కిషన్‌రావుకు భద్రత కల్పించాలని సూచన

# చందానగర్ ఖజానా జ్యువెలరీస్‌లో భారీ చోరీ

## ఉదయాన్నే షాపు తెరవగానే.. తుపాకులతో లోపలికి వచ్చిన బందిపోటు దొంగలు



- సిబ్బందిని బెదిరించి..
  డిప్యూటీ మేనేజర్ కాలిపై కాల్చిన దుండగులు
- అప్పటికి లాకర్‌లోనే ఉన్న బంగారు ఆభరణాలు
- బంగారం అని అనుకుని..
  గోల్డ్ కోటెడ్ వెండి ఆభరణాలతో పరార్
- మధ్యప్రదేశ్ లేదా ఉత్తరప్రదేశ్ ముఠాగా అనుమానం

హైదరాబాద్/చందానగర్: హైదరాబాద్ చందానగర్‌లోని ఖజానా జ్యువెలరీ షోరూంపై బందిపోటు దొంగలు పంజా విసిరారు. మంగళవారం ఉదయం షాపు తెరిచే సమయంలోనే తుపాకులతో చొరబడిన ముఠా బంగారం కోసం ప్రయత్నించి గోల్డ్ కోటెడ్ వెండి ఆభరణాలతో పరారయ్యింది. ఈ సందర్భంగా దుండగుల కాల్పుల్లో షోరూమ్ అసిస్టెంట్ మేనేజర్ కాలుకి గాయం కాగా.. సీసీ కెమెరాలు ధ్వంసమయ్యాయి. జిన్నారం మీదుగా పారిపోయిన ఈ ముఠాను పట్టుకోవడానికి 20 ప్రత్యేక బృందాలను రంగంలోకి దింపినట్లు సైబరాబాద్ పోలీసు కమిషనర్ అవినాశ్ మహంతి ప్రకటించారు. మాదాపూర్ డీసీపీ వినీత్, మియాపూర్ ఏసీపీ సీహెచ్‌వై శ్రీనివాస్‌కుమార్ ఈ కేసు దర్యాప్తును పర్యవేక్షిస్తున్నారు.

**ఉదయం షోరూమ్ తెరిచీ తెరవగానే..**

జాతీయ రహదారిపై గంగారం వద్ద ఉన్న ఖజానా జ్యువెలరీ షోరూంను యథావిధిగా మంగళవారం ఉదయం 10.15 గంటలకు తెరిచారు. ఆ సమయంలో విధులకు హాజరైన 25 మంది సిబ్బందితో రోజూ మాదిరిగానే డిప్యూటీ మేనేజర్ సతీష్‌కుమార్ మాట్లాడుతున్నారు. 10.30 గంటల ప్రాంతంలో ఆ షోరూం వద్దకు మాస్క్‌తో వచ్చిన ఓ ఆగంతకుడు ఫోన్ ద్వారా తన ముఠా సభ్యులకు సమాచారం ఇచ్చాడు. తర్వాత

(మిగతా 2వ పేజీలో)



## బండి సంజయ్‌కు కేటీఆర్ లీగల్ నోటీసు

# 72 గంటలు హై అలర్ట్..



సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, ఎక్కడా ప్రాణ, ఆస్తి నష్టం జరగడానికి వీల్లేదని స్పష్టం చేశారు. వరద ముంపు పరిస్థితుల్లో ట్రాఫిక్ సమస్యను నివారించడానికి శాంతిభద్రతల విభాగం పోలీసుల సేవలను కూడా వినియోగించుకోవాలని చెప్పారు. రాబోయే 72 గంటలు అన్ని విభాగాల అధికారులు అప్రమత్తంగా ఉండి సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. మంగళవారం హైదరాబాద్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో అన్ని జిల్లాల కలెక్టర్లు, ఉన్నతాధికారులతో సీఎం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, సీఎస్ రామకృష్ణారావు, డీజీపీ జితేందర్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి అధికారులకు దిశానిర్దేశం చేశారు. 'లోతట్టు కాజ్‌వేలు, ఉధృతంగా ప్రవహించే నదులు, వాగులు, వంకల వంతెనలపై నుంచి రాకపోకలు లేకుండా చూడాలి. పశువులు, గొర్రెలు, మేకల కాపర్లు తరచూ వాగుల్లో చిక్కుకుపోతున్నారు. వారిని అప్రమత్తం చేయాలి. ఎక్కడైనా ప్రమాదవశాత్తు చిక్కుకుంటే వారిని తక్షణమే బయటకు తీసుకువచ్చే ఏర్పాట్లు చేయాలి. విద్యుత్ శాఖ అధికారులు ఎక్కడికక్కడ అప్రమత్తంగా ఉండాలి. మొబైల్ ట్రాన్స్‌ఫార్మర్లు, జనరేటర్లు సిద్ధంగా ఉంచుకోవాలి. డ్రైనేజ్ వ్యవస్థను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలి. గతంలో ఖమ్మంలో 2 గంటల్లో 42 సెం.మీ వర్షం పడింది. అలాంటి పరిస్థితులను కూడా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలి. మన దగ్గర 24 గంటల్లో 2 సెం.మీ వర్షాన్ని దృష్టిలో ఉంచుకొని పట్టణాలు నిర్మాణం అయ్యాయి. కాబట్టి ఒకటీ రెండు గంటల్లోనే 20, 30 సెంటీమీటర్ల వర్షం (క్లౌడ్ బరస్ట్) పడితే తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయి. అలాంటి పరిస్థితులను కూడా ఎదుర్కొనేలా సన్నద్ధం కావాలి. అత్యధిక స్థాయిలో వర్షాలు పడే జిల్లాలు ప్రాంతాలను ముందుగానే గుర్తించి ప్రజలను అప్రమత్తం చేయాలి. ఆయా జిల్లాలకు ప్రత్యేక అధికారులను నియమించాలి. సహాయక చర్యలకు అవసరమైన నిధులు అందించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది..' అని ముఖ్యమంత్రి చెప్పారు.

**నీటి విడుదలపై అలర్ట్ చేయాలి..**

'అకస్మిక వరదలు సంభవించినపుడు ఎయిర్ లిఫ్టింగ్ చేసేందుకు అవసరమైన హెలికాప్టర్లు ఉండేలా చూసుకోవాలి. పీహెచ్‌సీలు, సీహెచ్‌సీల్లో అవసరమైన మందులు ఉంచాలి. గర్భిణులను తక్షణమే తరలించేలా అంబులెన్స్‌లు అందుబాటులో ఉంచాలి. ఎన్డీఆర్‌ఎఫ్ సిబ్బందితో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకోవాలి. అవసరమైతే పాఠశాలలు, కళాశాలలకు సెలవు ఇవ్వడంపై జిల్లా కలెక్టర్లు నిర్ణయం తీసుకోవాలి. ఐటీ ఉద్యోగులు వర్క్ ఫ్రం హోమ్ చేసేలా చర్యలు తీసుకోవాలి. ప్రాజెక్టులు, చెరువులు, కుంటల్లోకి ఇన్‌ఫ్లో, ఔట్ ఫ్లోపై నీటిపారుదల శాఖ పూర్తి అవగాహనతో ఉండాలి. ప్రాజెక్టుల నుంచి నీటి విడుదలపై పూర్తి సమాచారం లోతట్టు ప్రాంతాల ప్రజలకు తెలియజేయాలి. చెరువులు, కుంటలు కట్టలు తెగే ప్రమాదం ఉన్నందున ముందు జాగ్రత్తలు తీసుకోవాలి..' అని రేవంత్ ఆదేశించారు.

**జిల్లాలు కమాండ్ కంట్రోల్‌తో టచ్‌లో ఉండాలి..**

'భారీ వర్షాల సమయంలో ప్రజలు బయటకు రాకుండా ఉండేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలి. అన్ని జిల్లాలను కమాండ్ కంట్రోల్‌తో అనుసంధానం చేయాలి. వారికి ఎప్పటికప్పుడు అలర్ట్ సమాచారం ఇవ్వాలి. డిజాస్టర్ మేనేజ్‌మెంట్‌తో వాట్సాప్ గ్రూపు ఏర్పాటు చేసుకోవాలి. తద్వారా అందరూ అందుబాటులో ఉండేలా చూసుకోవాలి. వర్షాలు, వరదల పరిస్థితిపై ఎప్పటికప్పుడు ఎఫ్‌ఎం రేడియోలలో అలర్ట్ చేయాలి. సాధ్యమైనంత వరకు రోడ్లపై ట్రాఫిక్ తక్కువగా ఉండేలా చూడాలి. మీడియా తప్పుడు వార్తలతో భయానక వాతావరణం సృష్టించే ప్రయత్నం చేయొద్దు. సమాచార శాఖ మీడియాకు సరైన సమాచారం అందించేలా చర్యలు తీసుకోవాలి..' అని సీఎం సూచించారు.

**అన్ని విభాగాలూ సమన్వయంతో పని చేయాలి**

'హైదరాబాద్‌లో వరదలపై హైడ్రా అప్రమత్తంగా వ్యవహరించాలి. 24 గంటలూ అందుబాటులో ఉండాలి. హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పోలీస్ కమిషనర్లు సమన్వయంతో పని చేయాలి. జీహెచ్‌ఎంసీ, హైడ్రా, పోలీస్, విపత్తు నిర్వహణ, అగ్నిమాపక సిబ్బంది.. ప్రతి విభాగం సమన్వయంతో పని చేయాలి. అత్యవసర సమయాల్లో ఫిర్యాదు చేసేందుకు టోల్ ఫ్రీ నంబర్లు ఏర్పాటు చేయాలి. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలి..' అని ముఖ్యమంత్రి ఆదేశించారు.

# సభలో కొనసాగిన సవరణ సమరం

విపక్షసభ్యులు ఎస్ఐఆర్ అనుకూల నినాదా లిస్తూ సభ సజావుగా సాగకుండా అడ్డుకున్నారు. దీంతో సభను మధ్యాహ్నం 12 గంటలకు వాయిదా వేశారు. దీంతో తర్వాత ఇదే పునరా వృతమైంది. దీంతో సభను మధ్యా హ్నం రెండు గంటలకు వాయి దావేశారు. ఇన్‌కమ్‌ట్యాక్స్ బిల్లులకు పార్ల మెంట్ ఆమోదం ఆరు దశా బ్దాలనాటి పాత ఇన్‌క మ్‌ట్యాక్స్ చట్టం,1961కు బదులుగా తీసుకొచ్చిన నూతన ఆదాయపన్ను చట్టా నికి పార్లమెంట్ ఆమోదముద్ర వేసింది. కొత్త పన్ను రేట్లు మోపడంలేదని, కేవలం కఠిన పదాలను తొలగించి సరళమైన పదాలతో బిల్లును తీసు కొచ్చామని రాజ్యసభలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు. 1961నాటి చ ట్టంలో 819 సెక్షన్లు ఉంటే వాటి ని 536కు కుదించాం. పదేపదే ప్రస్తావిస్తూ ఉన్న పదాలతో పాటు కఠిన పదాలను తొలగించాం. దీంతో బిల్లులోని 5.12 లక్షల పదాలకు ఏకంగా 2.6 లక్షల పదాలకు తగ్గాయి. 39 కొత్త టేబుళ్లను, 40 కొత్త ఫార్ములా లను జతచేశాం" అని సీతారామన్ పేర్కొన్నారు. ట్యాక్సేషన్ ట్టాలు (సవరణ) బిల్లు, 2025సహా మొత్తంగా ఆరు బిల్లులను పార్లమెంట్ ఆమోదించింది.

**పేపర్లు చింపి..**

అంతకముందు లోక్‌సభలో కొంత అనూహ్యఘటన చోటుచేసుకుంది. ఎస్ఐఆర్ సంబంధ నినాదాలు చేస్తూ విపక్ష సభ్యులు వెల్‌లోకి దూసుకొచ్చి కొన్ని పేపర్లు చింపేసి అధ్యక్ష పీఠం వైపు చిందరవందరగా విసిరారు. దీనిపై ఎన్‌డీఏ సభ్యులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.

**మింతా దేవి ఫొటో టీ%-%షర్ట్‌లు ధరించి నిరసన**

35 ఏళ్ల బిహార్ మహిళా ఓటరు వయసును 124 ఏళ్లుగా ఎస్ఐఆర్‌లో పేర్కొనడాన్ని ప్రధానంగా ప్రస్తావిస్తూ పార్లమెంట్ ప్రాంగణంలో విపక్ష ఎంపీలు వినూత్న నిరసనకు దిగారు. మింతా దేవి ఫొటో ముద్రించిన తెలుపురంగు టీ%-%షర్ట్‌లను కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంకగాంధీ సహాపలువురు ఎంపీలు ధరించి ఈసీ, ప్రభుత్వ వ్యతిరేక నినాదాలుచేశారు. 124 నాట్‌అవుట్ అని ఆ టీ%-%షర్ట్‌పై రాసి ఉంది. మన ఓటు, మన హక్కు, మన పోరాటం అనే బ్యానర్‌తో ముందుకు కదిలారు. కాంగ్రెస్ చీఫ్ ఖర్గే, కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చీఫ్‌సోనియాగాంధీ, టీఎంసీ నేత డిరేక్ ఓబ్రియాన్, డీఎంకే నేత టీఆర్ బాలు, ఎన్‌సీపీ(ఎస్పీ) సుప్రియాసూలే తదితర ఎంపీలు పార్లమెంట్ మకరద్వారం వద్దకు చేరుకుని ఎస్ఐఆర్‌ను తక్షణం నిలిపివేయాలని నినాదాలిచ్చారు. ఎస్ఐఆర్ అంశాన్ని విపక్ష ఎంపీలు పార్లమెంట్‌లో ప్రస్తావించడం ఇది 15వ రోజు.

## బండి సంజయ్‌కు కేటీఆర్ లీగల్ నోటీసు

హైదరాబాద్ : ఫోన్‌ట్యాపింగ్ అంశంలో తనపై నిరాధార ఆరోపణలు చేసిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్‌కు బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ లీగల్ నోటీసులు పంపారు. బండి సంజయ్ తనపై చేసిన వ్యాఖ్యలు అవాస్తవమని, తన ప్రతిష్టను దిగజార్చే ఉద్దేశంతో చేసిన వ్యాఖ్యలుగా కేటీఆర్ మంగళవారం పంపిన నోటీసులో పేర్కొన్నారు. ఈ నెల 8వ తేదీన నిర్వహించిన పత్రికా సమావేశంలో బండి సంజయ్ తన హోదాను దుర్వినియోగం చేస్తూ కేవలం రాజకీయంగా వార్తల్లో నిలిచేందుకు ఈ తరహా ఆరోపణలు చేశారని నోటీసులో పేర్కొన్నారు. మీడియా సమావేశంలో బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలకు ఎలాంటి సాక్ష్యాధారాలు లేవన్నారు. ఒక పార్లమెంటు సభ్యుడిగా, కేంద్రమంత్రిగా బాధ్యత కలిగిన పదవుల్లో ఉంటూ ప్రజాజీవితంలో ఉన్న మరో శాసనసభ్యుడిపై అసత్యాలతో కూడిన అడ్డగోలు వ్యాఖ్యలు చేశారని చెప్పారు. బండి సంజయ్ బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. నోటీసు అందిన వారంలోపు బండి సంజయ్ స్పందించకుంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. లీగల్ నోటీసులకు భయపడే ప్రశ్నే లేదని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ స్పష్టం చేశారు. కేటీఆర్ తనకు పంపిన లీగల్ నోటీసులపై మంగళవారం ఎక్స్ వేదికగా స్పందించారు. 'గేమ్ ఆన్. లీగల్ నోటీసులకు భయపడే ప్రసక్తే లేదు. నిజం ఒక సింహం.. దాన్ని విడిచిపెడితే అది తనను తాను రక్షించుకుంటుంది. ఫోన్‌ట్యాపింగ్ ద్వారా జీవితాలను నాశనం చేసిన నేరస్తులు బయటపడతారు. సత్యమేవ జయతే'అని పేర్కొన్నారు.

## సీబీఐకి 'గట్టు' దంపతుల హత్యకేసు

న్యూఢిల్లీ: తెలంగాణలో సంచలనం సృష్టించిన న్యాయవాద దంపతులు గట్టు వామనరావు, నాగమణి హత్య కేసు దర్యాప్తును సీబీఐకి అప్పగిస్తూ సుప్రీంకోర్టు కీలక తీర్పు ఇచ్చింది. ఈ కేసును తిరిగి దర్యాప్తు చేయాలని సీబీఐని సుప్రీంకోర్టు ఆదేశించింది. వామనరావు తండ్రి గట్టు కిషన్‌రావుకు భద్రత కల్పించాలని తెలంగాణ ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. తన కుమారుడు, కోడలి హత్య కేసును సీబీఐకి అప్పగించాలని కిషన్‌రావు 2021 సెప్టెంబర్‌లో సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై మంగళవారం విచారణ జరిపిన జస్టిస్ ఎంఎం సుందరేశ్, జస్టిస్ ఎన్.కె. సింగ్లా ధర్మాసనం సీబీఐ విచారణకు ఆదేశించింది. కిషన్‌రావు తరఫున సీనియర్ న్యాయవాదులు మేనక గురుస్వామి, చంద్రకాంత్‌లు వాదనలు వినిపించారు. నడిరోడ్డుపై హత్య: పెద్దపల్లి జిల్లా మంథని సమీపంలోని కల్వచర్ల వద్ద కారులో వెళ్తున్న వామనరావు, నాగమణి దంపతులను 2021 ఫిబ్రవరి 17న దుండగులు అడ్డగించి నడిరోడ్డుపైనే కత్తులతో నరికి చంపారు. మొదట ఈ కేసును స్థానిక పోలీసులు దర్యాప్తు చేశారు. దానిని సీబీఐకి అప్పగించాలని కిషన్‌రావు అదే ఏడాది సెప్టెంబర్‌లో సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. విచారణలో భాగంగా హత్యకు సంబంధించిన వీడియోలు, పత్రాలు సమర్పించాలని తెలంగాణ ప్రభుత్వాన్ని గతంలో కోర్టు ఆదేశించింది. చనిపోయే ముందు వామనరావు ఇచ్చిన మరణ వాంగ్మూలం వీడియోపై అనుమానాలు వ్యక్తం కావడంతో ఎఫ్‌ఎస్-ఎల్‌కి పంపించగా, అది అసలుదేనని ల్యాబ్ నివేదిక తేల్చింది. ఈ నివేదికతోపాటు అన్ని రికార్డులు పరిశీలించిన సుప్రీంకోర్టు.. కేసు దర్యాప్తు సీబీఐకి అప్పగిస్తూ తీర్పు చెప్పింది. సీబీఐ దర్యాప్తుపై ఎలాంటి అభ్యంతరం లేదని తెలంగాణ ప్రభుత్వం కోర్టుకు తెలియచేసింది.

**వామన్‌రావు కేసులో దోషులను శిక్షించాలి: మంత్రి శ్రీధర్‌బాబు**

హైదరాబాద్: గట్టు వామన్‌రావు దంపతుల హత్య కేసు విచారణను సీబీఐకి అప్పగించాలన్న సుప్రీంకోర్టు ఆదేశాలను ఐటీ, పరిశ్రమల శాఖమంత్రి శ్రీధర్ బాబు స్వాగతించారు. సుప్రీంకోర్టు తీర్పు న్యాయ వ్యవస్థపై ప్రతి ఒక్కరికీ నమ్మకం కలిగించిందని మంగళవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కేసులో అసలు దోషులు, వారికి సహకరించిన అప్పటి ప్రభుత్వ పెద్దలకు శిక్ష పడితేనే వామన్‌రావు కుటుంబానికి న్యాయం జరుగుతుందన్నారు.

## బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి 'గృహ నిర్బంధం'

హైదరాబాద్ : రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా హిందూ వ్యతిరేక చర్యలకు పాల్పడు తోందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు అన్నారు. జూబ్లీహిల్స్‌లోని పెద్దమ్మతల్లి దేవాల యంలో మంగళవా రం తలపెట్టిన కుంకుమార్చన కార్యక్రమానికి హాజరుకాకుండా రాంచందర్‌రావును ఉస్మానియా యూనివర్సిటీ పోలీసులు హౌస్‌అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హిందువులు పండుగ చేసుకుంటే, గుళ్లో పూజ చేసుకుంటే అరెస్టులు చేయడం ఏమిటో తనకు అర్థంకావడం లేదన్నారు. ఇలాంటి ఘటనలతో కాంగ్రెస్ ప్రభుత్వం హిందూ వ్యతిరేక ప్రభుత్వంగా పేరు తెచ్చుకుంటోందని విమర్శించారు. హర్‌ఘర్ తిరంగా, యాత్ర బైక్ ర్యాలీకి సిద్ధమవుతున్న తనను పోలీసులు హౌజ్ అరెస్టు చేయడం అవివేకమన్నారు. కాగా, రాంచందర్‌రావు ఇతర నాయకుల 'గృహనిర్బంధం'పై బీజేపీ నేతలు మండిపడ్డారు. రాష్ట్రంలో అరాచక పాలనకు ఇంతకంటే నిదర్శనం ఏం కావాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఖండించారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో ఒక వర్గం ఓట్ల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఈ కుట్రలు చేస్తోందని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మరోసారి తన ప్రజాస్వామ్య వ్యతిరేక వైఖరిని బహిర్గతం చేసిందని ఎంపీ డీకే అరుణ విమర్శించారు. పార్టీ మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు డా.శిల్పారెడ్డి, బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు సేవెళ్ల మహేందర్, మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, బీజేపీ ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు, మాజీ మేయర్ బండ కార్తీక చంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు తదితరులు రాంచందర్‌రావు అరెస్టును ఖండించారు.

## చందానగర్ ఖజానా జ్యువెలరీస్‌లో భారీ చోరీ

ఐదు నిమిషాలకు రెండు ద్విచక్ర వాహనాలపై మరో ఐదుగురు అక్కడకు చేరుకున్నారు. ఒకరు షోరూం బయటనే ఆగిపోగా.. మరొకరు ప్రధాన ద్వారం దగ్గర కాపు కాశారు. మిగిలిన నలుగురూ నేరుగా సిబ్బంది ఉన్న ప్రాంతానికి వచ్చారు. మాస్కులు ధరించి ఉన్న దుండగులను వినియోగదారులని ఉద్యోగులు భావించారు. ఏం కావాలని అడగడానికి ఓ ఉద్యోగి వస్తుండగా తుపాకులు ఉన్న ముగ్గురు దుండగలు ఉద్యోగులను భయభ్రాంతులకు గురి చేస్తూ డిప్యూటీ మేనేజర్‌ను లాకర్ తాళాలు ఇవ్వాలంటూ బెదిరించారు. ఆయన తన వద్ద తాళాలు లేవని చెప్పడంతో 'చుప్ బే'అంటూ బెదిరించిన ఓ దుండగుడు అతని ఎడమ కాలుపై కాల్చాడు. షోరూమ్‌లో ఉన్న రెండు సీసీ కెమెరాలను కూడా కాల్చారు. ప్రతిరోజూ షోరూమ్ మూసేముందు అదే అంతస్తులోని మెజ్జనైన్ ఫ్లోర్‌లో ఉన్న లాకర్‌లో బంగారు ఆభరణాలను భద్రపరుస్తారు. ఉదయం షోరూమ్ తెరిచిన తర్వాత అసిస్టెంట్ మేనేజర్ తాళాలు తీస్తే బంగారు ఆభరణాలను బయటకు తీసువచ్చి కింది ఫ్లోర్‌లో ఉన్న షో కేసుల్లో సర్దుతారు. అయితే మంగళవారం ఉదయం దుండగులు వచ్చిన సమయానికి అసిస్టెంట్ మేనేజర్ రాకపోవడంతో ఈ బంగారం దోపిడీ దొంగలకు దొరకలేదు. ఈ షోరూమ్‌లో వినియోగదారులకు చూపించడానికి బయటకు తీసి, మళ్లీ లోపల పెట్టడానికి ఉన్న కొన్ని షోకేస్‌లతో పాటు ఆభరణాలను డిస్‌ప్లే చేయడానికి ఉన్న షో కేసుల్లో గోల్డ్ కోటెడ్ వెండి ఆభరణాలను ఉంచుతారు. వీటినే బంగారు ఆభరణాలుగా భావించిన దుండగులు ఆ షోకేసుల్ని ధ్వంసం చేసి అందులో ఉన్న ఆభరణాలను బ్యాగుల్లో సర్దుకుని వాహనాలపై ఉడాయించారు. ఈ వెండి ఐదు నుంచి పది కిలోల వరకు ఉండచ్చని అంచనా వేస్తున్నారు. కేవలం పది నిమిషాల్లోనే ఈ దోపిడీ ముగిసింది. దుండగులు రెండుమూడు రోజుల పాటు రెక్కీ చేసిన తర్వాతే దోపిడీకి పాల్పడినట్లు పోలీసులు భావిస్తున్నారు. ఘటనాస్థలికి వచ్చిన కమిషనర్ అవినాష్ మహంతి బందిపోటు దొంగతనం జరిగిన తీరును తెలుసుకున్నారు. వివిధ ప్రాంతాల్లో ఉన్న సీసీ కెమెరాలను పరిశీలిస్తున్న ప్రత్యేక బృందాలు.. నేరం చేసిన తర్వాత దుండగులు చందానగర్%-%పటాన్‌చెరు%-%కృష్ణారెడ్డిపల్లి%-%జిన్నారం మీదుగా పరారైనట్లు గుర్తించారు. దుండగుల్లో ఒకడు 'చుప్ బే'అనే పదం వాడటాన్ని బట్టి.. అది మధ్యప్రదేశ్ లేదా ఉత్తరప్రదేశ్‌లకు చెందిన ముఠాగా అనుమానిస్తున్నారు. పొరుగు జిల్లాలు, రాష్ట్రాల పోలీసులను అప్రమత్తం చేశారు. ఎక్కడికక్కడ చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి వాహనాలు తనిఖీ చేస్తున్నారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న షోరూం డిప్యూటీ మేనేజర్ ఆరోగ్యం నిలకడగా ఉంది.



## కృష్ణాకు పోటెత్తుతున్న వరద

### శ్రీశైలం 4 గేట్లు, సాగర్ ప్రాజెక్టు 18 గేట్లు ఎత్తివేత

నాగార్జునసాగర్/దోమలపెంట/నల్లగొండ: ఎగువ నుంచి కృష్ణానదికి వరద పోటెత్తుతోంది. మంగళవారం జూరాల, సుంకేశుల నుంచి 1,57,373 క్యూసెక్కుల నీటి ప్రవాహం శ్రీశైలం ప్రాజెక్టుకు వస్తోంది. దీంతో విద్యుదుత్పత్తి, ప్రాజెక్టు నాలుగు గేట్లు ఎత్తి 1,74,608 క్యూసెక్కుల నీటిని సాగర్‌కు విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం జలాశయంలో 883 అడుగుల నీటిమట్టం వద్ద 204 టీఎంసీల నిల్వ ఉంది. శ్రీశైలం జలాశయం నుంచి వస్తున్న వరదకు తోడు, స్థానికంగా కురిసే వర్షాలతో సాగర్ జలాశయానికి 1,86,258 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతోంది. సాగర్ జలాశయ గరిష్ట నీటిమట్టం 590 అడుగులు (312,0450టీఎంసీలు)కాగా.. ప్రస్తుతం 589.50 అడుగులు (310.5510టీఎంసీలుగా) ఉంది. సాగర్ జలాశయం 18 గేట్లు 5 అడుగులు ఎత్తి 1,44,864 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.

**నిండుకుండలా ఉదయ సముద్రం**

పానగల్లు ఉదయసముద్రం చెరువు నిండుకుండలా ఉంది. ఈ రిజర్వాయర్‌కు ఎలిమినేటి మాధవరెడ్డి ఎత్తిపోత ల ప్రాజెక్టు కాలువ ద్వారా నీరు వస్తోంది. ఈ చెరువు నుంచి పలు గ్రామాలకు తాగునీరు అందుతోంది.

## రహదారులతో ఉపాధి, ఆదాయం

భరోసా ఇచ్చారు. గత ప్రభుత్వ పెద్దలు రూ.1.75 లక్షల కోట్ల అభివృద్ధి పనులకు ఒప్పందాలు చేసుకొని, 45 వేల కోట్ల విలువైన పనులకు టోకెన్లు జారీ చేసి ఆ బకాయిలు చెల్లించకుండా తమకు వారసత్వంగా ఆర్థిక భారాన్ని మిగిల్చి వెళ్లారని భట్టి దుయ్యబట్టారు.

**రహదారులను అనుసంధానిస్తాం: కోమటిరెడ్డి**

గ్రామ, మండల, జిల్లా రహదారులను అనుసంధానించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పేర్కొన్నారు. జిల్లా కేంద్రాల నుంచి రాష్ట్ర రాజధానికి నాలుగు వరుసల రోడ్లు, మండలాలనుంచి జిల్లాలకు రెండు వరుసల రోడ్లు వేస్తా మన్నారు. అలాగే, అన్ని గ్రామాలను కలుపుతూ అన్ని వాతావరణాలకు అనుకూలమైన రోడ్లను నిర్మిస్తామని చెప్పారు. 'ఈ విధానంలో ప్రభుత్వం 40 శాతం నిధులను 4 శాతం లెక్కన 10 వాయిదాల్లో చెల్లిస్తుంది. ఇందులో కేవలం 10 శాతం నిధులు మాత్రమే అడ్వాన్స్‌గా చెల్లించడం వల్ల ప్రభుత్వానికి ఆర్థిక భారం తగ్గుతుంది. 60 శాతం నిధులను కాంట్రాక్టరు భరించాలి. వారి పనితీరు ఆధారంగా ఆరు నెలలకోమారు ప్రభుత్వం చెల్లింపులు చేస్తుంది'అని కోమటిరెడ్డి చెప్పారు. మారుమూల గూడెంలు, తండాలు, పల్లెలకు రహదారి వ్యవస్థను బలోపేతం చేసేందుకు హామ్ ప్రాజెక్టుతో శ్రీకారం చుట్టామని మంత్రి సీతక్క అన్నారు.

**కాలుష్య పరిశ్రమలను తరలించండి: భట్టి**

కాలుష్య కారక పరిశ్రమలను హైదరాబాద్ ఔట ర్ రింగ్ రోడ్డు అవతలకు తరలించే ప్రక్రియను వేగవంతం చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. సచివాలయంలో ఆదాయ వనరుల సమీకరణ సమావేశాన్ని కేబినెట్ సబ్ కమిటీ సభ్యుడు ఉత్తమ్ కుమార్ రెడ్డితో కలిసి ఆయన నిర్వహించారు. కమర్షియల్ ట్యాక్స్, మైనింగ్ శాఖల ద్వారా ఆదాయాన్ని సమకూర్చుకునేందుకు గల అవకాశాలపై చర్చించారు. కాలుష్య పరిశ్రమల వల్ల తలెత్తుతున్న సమస్యలను పరిగణనలోకి తీసుకొని వెంటనే చర్యలు చేపట్టాలని భట్టి చెప్పారు.

## రేవంత్‌ను సీఎం చేశారుగా: రాజగోపాల్‌రెడ్డి

**మా అన్నదమ్ములిద్దరికీ మంత్రి పదవి ఉంటే తప్పేంటి?**

**పార్టీలో చేర్చుకునేటప్పుడు సమీకరణాలు ఎందుకు గుర్తుకు రాలేదు**

**మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి**



మునుగోడు: 'నాకు మంత్రి పదవి ఇస్తామని పార్టీలో చేర్చుకున్నారు.. నేడు పదవి ఇచ్చేందుకు సమీకరణలు కుదరడం లేదని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అనడం సరైంది కాదు.. నన్ను పార్టీలో చేర్చుకునే సమయంలో సమీకరణలు ఎందుకు గుర్తుకు రాలేదు'అని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ప్రశ్నించారు. తన మంత్రి పదవిని ఎవరు అడ్డుకుంటున్నారో అందరికీ తెలుసని చెప్పారు. మంగళవారం నల్లగొండ జిల్లా మునుగోడు మండలం ఎల్గలగూడెం గ్రామంలో కొత్త గ్రామ పంచాయతీ భవనాన్ని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ..'నేను ఏ పదవి కోరుకున్నా మునుగోడు ప్రజల కోసమే. నాకు పదవులపై ఎలాంటి ప్రేమ లేదు. మహబూబ్‌నగర్ నుంచి రేవంత్‌రెడ్డికి సీఎం పదవి ఇచ్చారు కదా.. మా అన్నదమ్ములిద్దరికి మంత్రి పదవి ఉంటే తప్పేంటి. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో తొమ్మిది మంది ఎమ్మెల్యేలకు ముగ్గురు మంత్రులు ఉంటే.. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 11 మంది ఎమ్మెల్యేలకు ముగ్గురు మంత్రులు ఉంటే తప్పేంటి. ఒక ఇంట్లో ఇద్దరికి మంత్రి పదవులు అంటే.. ఇద్దరం సమర్థులం, పరిపాలన చేసే సామర్థ్యం కలిగిన వ్యక్తులం. అలాంటి వారికి పదవులు ఇస్తే ఎవరికి ఇబ్బంది. ఎంపీ, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేగా పనిచేసిన అనుభవం ఉన్న నాకు మంత్రి పదవి ఇవ్వకుండా సమీకరణల పేరుతో దాట వేస్తున్నారు. నాకు పదవి రాకపోతే జరిగే నష్టం మునుగోడు ప్రజలకు తప్ప నాకు కాదు. పదవులు ఇచ్చే నిర్ణయం అధిష్టానం చూసుకుంటుంది. నాకు మంత్రి పదవి ఇచ్చే విషయంలో నేను ఎంతవరకైనా ఓపిక పడతా. కానీ, మునుగోడు నియోజకవర్గ అభివృద్ధి విషయంలో నిధులు ఇవ్వకుండా అడ్డుపడితే ఊరుకునే ప్రసక్తి లేదు. నిధులు ఇవ్వకుంటే ఎంతటి త్యాగానికైనా సిద్ధమవుతా. మరోమారు ఉద్యమానికి సిద్ధమై తీరుతా. అలా అని మునుగోడు ప్రజలు తలవంచుకునే పని అసలు చేయను. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం కుటుంబ పాలన కొనసాగిస్తూ నిధులు ఇవ్వకుండా పక్షపాత వైఖరి ప్రదర్శిస్తుంటే చూసి ఊరుకోలేక ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి రాష్ట్రంలోని ఎమ్మెల్యేలు, మంత్రులు, సీఎంను మునుగోడు ప్రజల దగ్గరకు తీసుకొచ్చా. నా రాజీనామా కారణంగానే నియోజకవర్గానికి అప్పటి ప్రభుత్వం దాదాపు రూ.వెయ్యి కోట్ల నిధులు మంజూరు చేస్తే ఇప్పుడిప్పుడే అభివృద్ధి జరుగుతుంది. ఇంకా మరింతగా అభివృద్ధి చేసేందుకు అవసరమైన నిధులు ఇవ్వకుంటే ఎంతటి త్యాగానికైనా సిద్ధమైతా. అందుకు ప్రతి ఒక్కరి సహాయ, సహకారాలు కావాలి. ప్రధానంగా కమ్యూనిస్టుల మద్దతు పూర్తిగా అందించాలి'. అని రాజగోపాల్‌రెడ్డి అన్నారు. ఈ సమావేశంలో డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మాలలకు న్యాయం చేసేలా లేఖ రాయాలంటూ వినతి



నాచారం ఆగస్ట్ 12(వాయిస్ టుడే): తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జెఏసి చేస్తున్న ధర్మ పోరాటంలో భాగంగా పలువురు జెఏసి నాయకులు మంగళవారం తార్నాకలోని ఆయన నివాసంలో హౌజ్ అరెస్టులో ఉన్న బిజేపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్రావును కలిసారు. తెలంగాణ రాష్ట్రంలో ఏకపక్షంగా చేసిన ఎస్సీ వర్గీకరణ ద్వారా గ్రూప్ 3లో ఉన్న 26 మాల, మాల ఉపకులాలకు విద్యా, ఉద్యోగాల్లో రోస్టర్ పాయింట్ 22 ద్వారా మాలలకు పూర్తిగా అన్యాయం జరుగుతుందనీ రామ్చందర్రావుకు వివరించారు. కావునా తెలంగాణలోని దాదాపు 40 లక్షల మంది మాలలకు న్యాయం చేసేలా బిజేపి పక్షాన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్రెడ్డికి లేఖ రాయాలనీ రామ్మందర్రావుకు విజ్ఞప్తి చేస్తూ వినతి పత్రాని అందజేశారు. ఈ కార్యక్రమంలో మాల సంఘాల జెఏసి చైర్మెన్ మందాల భాస్కర్, గ్రేటర్ హైదరాబాద్ చైర్మెన్ బేర బాలకిషన్, బీజేపీ నాయకులు మల్లెల నర్సింగ్ రావు,గౌరవ అధ్యక్షులు చెరుకు రామ్చందర్, విద్యార్థి జెఏసి నాయకులు రాహుల్, సైదులు, వీరస్వామి, ప్రణయ్, రేణు కార్తీక్, జాతీయ ఎస్సీ, ఎస్టీ కమీషన్ మాజీ సభ్యులు వడ్డేటీ దేవేందర్, సంగోది పరమేష్కుమార్, ఎం, నర్సింగరావు తదితరులున్నారు.



## లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేసిన కొలన్ హన్మంత్ రెడ్డి

కుత్బుల్లాపూర్ ఆగస్టు 12(వాయిస్ టుడే): (కుత్బుల్లాపూర్ నియోజకవర్గం) పలువురు పేదలు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రి లో చికిత్స పొందుతూ చికిత్సకు సరిపడా స్థోమత లేక కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి సంప్రదించగా వెంటనే స్పందించి రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ద్వారా శస్త్ర చికిత్స నిమిత్తం రూ. 60,000/- , ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంర్ఫ్) ని మంజూరు చేయించి ఈరోజు నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 125 డివిజన్ గాజులరామారం వాసులు లాకోటి విజేందర్ రూ -60,000/-, ముహమ్మద్ ఇలియాస్ రూ 18,500/-, యాస్మిన్ సుల్తానా రూ . 20,000/-, 130 డివిజన్ అంజి రెడ్డి బస్తి వాసులు తెల్ల రామకృష్ణ రూ . 27,000/-, 132 డివిజన్ రంగారెడ్డి వాసులు కావడి బల్ రెడ్డి రూ . 30,000/- సీఎంర్ఫ్ -మంజూరి పత్రాలను (చెక్కులు) అందజేశారు. అనంతరం హన్మంతన్న మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల ద్వారా ఎంతో మేలు చేకూరుతుందని అలాగే అనారోగ్యం బారిన పడిన ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని,పేద ప్రజల సంక్షేమ ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా గ్రంథాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, కొంపల్లి మున్సిపాలిటీ అధ్యక్షులు బైరి ప్రశాంత్ గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ముత్యం రెడ్డి, సంజీవ రెడ్డి, గాగిలాపూర్ మాజీ సర్పంచ్ బల్ రాజ్, డివిజన్ అధ్యక్షులు ఎండి లాయక్, గణేష్, సోమన్న శ్రీధర్ రెడ్డి, గఫ్ఫార్, ఎండి నయీమ్, రహీమ్, ఖలీమ్, హరి కిరణ్, కరణ్, నర్సింహా రెడ్డి, అజయ్ మరియు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ ఎల్లమ్మ శ్రీ పోచమ్మ బోనాల పండుగలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్ ఆగస్టు 12( వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని దుండిగల్ మున్సిపాలిటీ,డి పోచంపల్లి బి.చంద్రశేఖర్ రెడ్డి నగర్ లో శ్రీ ఎల్లమ్మ శ్రీ పోచమ్మ దేవస్థానం మూడవ వార్షికోత్సవంలో భాగంగా నిర్వహించిన బోనాల పండుగలో మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ లి ముఖ్యతిథిగా పాల్గొని అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు.. అనంతరం వేద పండితుల ఆశీర్వచనల మధ్య అమ్మవారికి హారతి సమర్పించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ.. డి పోచంపల్లి బి.చంద్రశేఖర్ రెడ్డి నగర్ లోని శ్రీ ఎల్లమ్మ శ్రీ పోచమ్మ దేవస్థానం మూడవ వార్షికోత్సవంలో భాగంగా బోనాల పండుగలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. అమ్మవార్ల ఆశీస్సులు, దీవెనలు నియోజకవర్గం ప్రజలందరిపై ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ రాము గౌడ్, బుచ్చిరెడ్డి,మాజీ కౌన్సిలర్ సాయి యాదవ్, వీరేశం యాదవ్, కృష్ణ, కృష్ణ, లింగం గౌడ్, ఆనంద్, సాయి, అశోక్, శ్రీను, జనార్దన్ పాటు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



యూసఫ్ గూడా క్యాంపు కార్యాలయం రహమత్ నగర్ డివిజన్‌లో ఉన్న సలీం బాబా నగర్ దర్గా వద్ద 17వ తేదీన జరగ బోయే ఊరుస్.. సందల్ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా దివంగత మాగంటి గోపినాథ్ సతీమణి మాగంటి సునీత ను స్థానికులు ఆహ్వానించడం జరిగింది.

– జూబ్లీహిల్స్ (వాయిస్ టుడే)

## ఉప్పల్ రహదారిపై అభివృద్ధి పనులు.. ఫలించిన పార్వతీ పరమేశ్వరుల కృషి ఎంతో గణం

### మంత్రి ఆదేశాలతో జీహెచ్ఎంసీ చేతికి ఉప్పల్ రహదారి పనులు
### కమిషనర్ గ్రీన్ సిగ్నల్‌తో అతిత్వరలోనే ప్రారంభం కానున్న పనులు




ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జీ మందుముల పరమేశ్వర్‌రెడ్డి కృషి ఫలించింది. ఫలితంగా అతిత్వరలోనే ఉప్పల్ రింగురోడ్డు-నల్లచెరువు వరకు రహదారి పనులు ప్రారంభం కానున్నాయి. ఉప్పల్‌లో వరంగల్ జాతీయ రహదారిపై వాహనదారుల, స్థానికుల కష్టాలు తీరనున్నాయి. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారి ఆదేశాలతో జీహెచ్ఎంసీ కమిషనర్ కర్ణన్ గారు రహదారిని నిర్మించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. కారిడార్‌తో సంబంధం లేకుండా రోడ్డు నిర్మాణం, మరమ్మతు వంటి పనులను వెంటనే చేపట్టనున్నారు. ఉప్పల్ -నారపల్లి మధ్యలో చేపట్టిన ఎలివేటెడ్ కారిడార్ పనులతో ఉప్పల్‌లో వరంగల్ జాతీయ రహదారి అధ్వాన్నంగా మారింది. వర్షాకాలంలో వరద, బురద.. వేసవిలో దుమ్ము చెలరేగుతుంది. ఇలాంటి పరిస్థితిలో ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జీ మందుముల పరమేశ్వర్‌రెడ్డి చేసిన కృషి ఫలించింది.ఉప్పల్‌లో వరంగల్ జాతీయ రహదారి నేషనల్ హైవేస్, ఆర్ అండ్ బీ కంట్రోల్‌లో ఉంది. ఏదైనా రోడ్డు అభివృద్ధి, మరమ్మతు పనులనే ఈ రెండు విభాగాలే చేపట్టాలి. ఎలివేటెడ్ కారిడార్ పనులు ముందుకు పోక.. ఉప్పల్‌లో ఈ రెండు విభాగాలు ఎలాంటి పనులను చేపట్టకపోవడంతో రహదారి పరిస్థితి దుర్భరంగా ఉంది.ఇదే విషయాన్ని పరమేశ్వర్‌రెడ్డి మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఆర్ అండ్ బీ, నేషనల్ హైవేస్ నుంచి ఎన్ఓసీ తీసుకొని ఈ పనులను జీహెచ్ఎంసీకి అప్పగించాలని కోరారు. మంత్రి సానుకూలంగా స్పందించడమే కాకుండా వెంటనే జీహెచ్ఎంసీ కమిషనర్ కర్ణన్‌కు, ఆర్ అండ్ బీ ఉన్నతాధికారి ధర్మారెడ్డికి మంత్రి ఫోన్‌లో ఇదే విషయాన్ని చెప్పారు. ఇద్దరూ కూడా సానుకూలంగా స్పందించడంతో అతిత్వరలోనే సమ్యకు పరిష్కారం లభించనుంది. పరమేశ్వర్‌రెడ్డి చూపిన చిన్న చొరవతో లక్షలాది మంది కష్టాలు తీరనున్నాయి.



## బోనాల జాతర కార్యక్రమంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ

కుత్బుల్లాపూర్ ఆగస్టు 12( వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ డి.పోచంపల్లి 8వ వార్డు చంద్ర శేఖర్ రెడ్డి నగర్ శ్రీ ఎల్లమ్మ తల్లి కల్యాణం మరియు బోనాల జాతర కార్యక్రమంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రావణ మాస బోనాల జాతర మరియు కల్యాణ మహోత్సవం కార్యక్రమంలో పాల్గొనటం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్లు మహేందర్ యాదవ్, సాయి యాదవ్, మునిసిపల్ బీఆర్ఎస్ పార్టీ జనరల్ సెక్రటరీ కొల్తూర్ మల్లేష్ ముదిరాజ్, నాయకులు కోల వేరేశం, వేణు గౌడ్, ఆకుల అశోక్, బాలకృష్ణ, కృష్ణ, లింగం గౌడ్, ఆనంద్, సాయి, అశోక్ గౌడ్, శ్రీనివాస్, రాము, జలంధర్, రాజ్ కుమార్, మునిసిప్సల్ యూత్ వైస్ ప్రెసిడెంట్ ఆనబోయిన శ్రీకాంత్ యాదవ్, మరియు ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## జిహెచ్ఎంసి అధికారులతో కలిసి ఓపెన్ నాల పనులను పరిశీలిస్తున్న బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి

కుత్బుల్లాపూర్ ఆగస్టు 12(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం డివిజన్ పరిధిలో మహాదేవపురం లో జిహెచ్ఎంసి అధికారులతో కలిసి ఓపెన్ నాల పనులను పరిశీలిస్తున్న లిబిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి లి ఈ కార్యక్రమంలో జగదీశ్వర్ రెడ్డి, (ప్రెసిడెంట్ వెంకట్ రెడ్డి)సిద్ధార్థ నాయుడు ప్రభాకర్ రెడ్డి సీతారాం ప్రసాదు, వెంకటేశ్వరరావు వెంకటరెడ్డి నవీను ప్రవీణ్ వేణు, రంగారావు,మరియు, సొసైటీ సభ్యులు మరియు కాలనీవాసులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్ రూమ్స్ భారీ స్కాం
### రిమాండ్ కు తరలింపు: మేడిపల్లి సీఐ. గోవింద రెడ్డి



వాయిస్ టుడే న్యూస్, ఆగస్టు 13 మేడిపల్లి : మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో భారీ స్కాం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బోడుప్పల్ లో ఉండే వెలిసెటి నాగరాజు అతను పెద ప్రజలను ఆసరా చేసుకుని గవర్నమెంట్ డబల్ బెడ్ రూమ్స్ ఇప్పిస్తానని నమ్మించి వాళ్ళ దగ్గరి నుండి పెద్ద మొత్తం లో డబ్బులు వసూలు చేసి, పెద ప్రజలకి డబ్బులు తిరిగి ఇవ్వకుండా, గవర్నమెంట్ డబల్ బెడ్ రూమ్స్ ఇప్పించకుండా మోసం చేసినందుకు మేడిపల్లి పోలీస్ స్టేషన్ లో బాదితుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నిందితుడు వెలిసేటి నాగరాజు ను రిమాండ్ కు తరలించడం జరిగిందని మేడిపల్లి సీఐ. గోవింద రెడ్డి తెలిపారు.

## ప్రతినిత్యం ప్రజా శ్రేయస్సు కోసం పనిచెయ్యడమే నా లక్ష్యం: కూన శ్రీశైలం గౌడ్



కుత్బుల్లాపూర్ ఆగస్టు 12(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం షాపూర్ నగర్ మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ లి తన నివాసం వద్ద రోజువారి కార్యాచరణలో భాగంగా నియోజకవర్గం నుండి వివిధ సమస్యల పరిష్కారానికి వచ్చిన ప్రజలతో కలిసి వాళ్ళ సమస్యలు అడిగి తెలుసు కున్నారు. అనంతరం నాయకులు,ప్రజల నుండి వచ్చిన ఆహ్వానాలు, వినతిపత్రాలు స్వీకరించి సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని ఉన్న డివిజన్స్, మున్సిపాలిటీలో పెండింగ్ లో ఉన్న పనులు మరియు నూతన పనుల మంజూరు కొరకు ఇంచార్జి మంత్రి దృష్టికి తీసుకెళ్ళి వెంటనే స్పందించి నియోజకవర్గం అభివృద్ధికి కట్టుబడి ఉన్నారని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమా పథకాలను అందరు సద్వినియోగపర్చుకోవాలని కోరారు.. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలో జిల్లా మెడికల్ అధికారులు ఆకస్మిక తనిఖీల వాళ్ళ ఆర్ ఎం పి పీఎంపీ డాక్టర్లు ఇబ్బందులు పడుతున్నారన్న విషయం తెలుసు కొని సంబంధిత జిల్లా మెడికల్ అధికారులతో మాట్లాడి వాళ్ళ సమస్యను పరిష్కరించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమం నియోజకవర్గం ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు గొల్ల కురుమల సమస్యపై వినతి పత్రం అందజేసిన రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్

నాచారం ఆగస్టు 12 (వాయిస్ టుడే):హైదరాబాద్ మినిస్టర్స్ క్వాటర్స్ లో మంగళవారం తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. గొల్ల కురుమల ఆర్థిక అభివృద్ధి 42 బిసి రిజర్వేషన్లు అమలుపరచాలని కోరుతూ సమస్యపై మంత్రికి వినతి పత్రం అందజేసిన తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల దారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్. అనంతరం అశోక్ యాదవ్ మాట్లాడుతూ నూతన జిల్లాలు ఏర్పడిన తర్వాత సహకార సంఘాలను విభజన చేసి సహకార సంఘాలకు ఎన్నికలు జరపాలని, చిన్నాభిన్నమై వృత్తిదారులకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా తగిన న్యాయం చేయాలని అన్నారు. గొర్రెలు మేకలు బర్రెలు 80% సబ్సిడీతో లోన్లు మంజూరు చేయాలని. పాడి పశువులు గొర్రెలు మేకలను అడవిలో మేపుకొనుటకు హక్కులని కల్పించాలని ప్రమాదవశాత్తు మరణించిన జీవాలకు గొర్రెలకు మేకలకు పాడి పశువులకు నష్టపరిహారం ఇవ్వాలని చదువుకున్న యువతి యువకులకు పశుసంవర్ధక శాఖలో ఉద్యోగ అవకాశాలు కల్పించాలని పాల ఉత్పత్తి అభివృద్ధి చెందడానికి మినీ పాల డైరీలకు 80% సబ్సిడీ ఇవ్వాలని 50 సంవత్సరాలు దాటిన వృద్ధులకి 5000 రూపాయల పింఛన్ ఇవ్వాలని ప్రమాదవశాత్తు మరణించిన గొర్రెల కాపరులకు 15 లక్షల ప్రమాద బీమా ఇవ్వాలని బిసి 42% రిజర్వేషన్ త్వరగా అమలుపరచాలని స్థానిక ఎన్నికల్లో జెడ్పిటిసి ఎంపిటిసి సర్పంచుల మరియు విద్యా ఉద్యోగాల్లో బీసీలకు ప్రాధాన్యత కల్పించాలని మండలానికి ఒక వారసంత నియోజకవర్గానికి ఒక్క కమ్యూనిటీ హాల్ జిల్లాకు ఒక మానస



విక్రియ కేంద్రం కేటాయించ లని వినతి పత్రం అందజేశారు అనంతరం బీసీ సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్ సానుకూలంగా స్పందించి తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి గొల్ల కురుమల సమస్యలపై తగిన న్యాయం చేస్తామని అన్నారు సమావేశంలో తెలంగాణ రాష్ట్ర సర్పంచుల సంఘం వ్యవస్థాపకులు రాష్ట్ర అధ్యక్షులు సౌధాని భూమయ్య యాదవ్ ఎం కె రాజేష్ తదితర పాల్గొన్నారు.

వాయిస్ టుడే

హైదరాబాద్
బుధవారం, 13 ఆగష్టు 2025



## నాచారం సరస్వతీ నగర్ కాలనీలో ఉన్న పార్క్ అభివృద్ధి కోసం 16 లక్షలు మంజూరు

### - ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- నాచారం సరస్వతీ నగర్ కాలనీలో ఉన్న పార్క్ స్థలం ఎన్నో ఏళ్లుగా నిరుపయోగంగా ఉండంతో ఈ పార్కు అభివృద్ధి కొరకు సుమారు 4 సంవత్సరాల క్రితం 16 లక్షల రూపాయలు మంజూరు చేయించడం జరిగింది.టెండర్ దక్కించుకున్న కాంట్రాక్టర్ ఎంతకీ పనులు ప్రారంభించకపోవడంతో చివరకు మంజూరైన నిధులు వెనక్కి వెళ్లిపోవడం జరిగింది. ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి సహకారంతో డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్ తిరిగి 20 లక్షల రూపాయల నిధులు మంజూరు చేయించడం జరిగింది. మంగళవారం రోజు పార్క్ అభివృద్ధి పనులను ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి స్థానిక కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి అధికారులతో మాట్లాడుతూ ఏలాంటి ఆలస్యం లేకుండా తొందరగా పనులు పూర్తి చేసి కాలనీ వాసులకు పార్కును అందుబాటులోకి తీసుకురావాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిఇ బాలకృష్ణ ఏఇ వినీత్ వర్క్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్ మరియు సరస్వతీ నగర్ బాపూజీ నగర్ కాలనీవాసులు డివిజన్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ఉప్పల్ నూతన సిఐగా భాస్కర్ పదవీ బాధ్యతలు స్వీకరణ



ఉప్పల్ ( వాయిస్ టుడే ప్రతినిధి):- శాంతి భద్రతల విషయంలో ప్రతి ఒక్కరు సంయమనం పాటించి పోలీసులకు సహకరించాలని ఉప్పల్ సి గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన భాస్కర్ అన్నారు. ఉప్పల్ నూతన ఎస్ హె చ్ఓ గా కె.భాస్కర్ ను నియమిస్తూ రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో ఉప్పల్ సి ఐ గా పనిచేసిన ఎలక్షన్ రెడ్డి ని కమిషనర్ ఆఫీస్ కు అటాచ్ చేశారు. ఈ సందర్భంగా మంగళవారం రోజు ఉప్పల్ సీఐగా భాస్కర్ బాధ్యతలు స్వీకరించారు. ఉప్పల్ సీఐగా మంగళవారం ఆయన బాధ్యతలు చేపట్టిన సందర్భంగా" వాయిస్ టుడే ప్రతినిధితో" మాట్లాడుతూ ఉప్పల్ ప్రాంతంలో శాంతి భద్రత విషయంలో పటిష్టమైన చర్యలు చేపడతామని, శాంతి భద్రతల విషయంలో ఎంతటి వారైనా సరే పోలీసు శాఖ ను తమ చేతుల్లోకి తీసుకుంటే ఉపేక్షించేది లేదని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు శాంతిభద్రత విషయంలో పోలీసులకు సహకరించాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.


## సీఎస్ఈలో డాక్టర్ వై.శ్రావణిదేవికి పీహెచ్ డీ



వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (సీఎస్ఈ) విభాగం పరిశోధక విద్యార్థిని యర్రారపు శ్రావణిదేవి డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'డేటా ఆగ్మెంటేషన్, ట్రాన్స్ఫర్ లెర్నింగ్ టెక్నిక్ లను ఉపయోగించి రెటీనా ఇమేజ్ సింథసిస్, వర్గీకరణ'పై ఆమె అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఆమె పరిశోధన వైద్య చిత్ర విశ్లేషణ రంగానికి, ముఖ్యంగా నేత్ర వైద్యంలో గణనీయమైన సహకారాన్ని అందిస్తోంది.

ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ సీఎస్ఈ విభాగం ప్రొఫెసర్ డాక్టర్ ఎస్. ఫణికుమార్ మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు.డాక్టర్ శ్రావణిదేవి ఒక వినూత్నమైన, లోతైన అభ్యాస చట్రాన్ని అభివృద్ధి చేయడం ద్వారా పరిమిత డేటాసెట్లు, అసమతుల్య తరగతి పంపిణీలు, అధిక-డైమెన్షనల్ ఇమేజ్ ఫీచర్లు వంటి ఆటోమేటెడ్ రెటీనా వ్యాధి నిర్ధారణలో కీలక సవాళ్లను పరిష్కరించినట్టు తెలియజేశారు.

ఆమె అధ్యయనం DCGAN and VAEలను కలిపి అధిక నాణ్యత సింథటిక్ రెటీనా చిత్రాలను రూపొందించడానికి ద్వంద్వ నమూనా డేటా ఆగ్మెంటేషన్ వ్యూహాన్ని ప్రవేశపెట్టడమే గాక, వర్గీకరణ నమూనాల పనితీరును గణనీయంగా మెరుగుపరచిందన్నారు. బదిలీ అభ్యాస నమూనాలను ఎల్వీ ప్రసాద్ నేత్ర వైద్యశాల నుంచి వాస్తవ ప్రపంచ క్లినికల్ డేటాసెట్లను ఉపయోగించి శిక్షణ పొందడమే గాక, ధృవీకరించినట్టు తెలిపారు. వినియోగదారు స్నేహపూర్వక స్ట్రీమ్ లిట్ ఆధారిత వెబ్ ఇంటర్ ఫేస్ కూడా అభివృద్ధి చేసి, ఇది వైద్యులు వినియోగించే సమయంలో సంభాషించడానికి కూడా వీలు కల్పిస్తుందని పేర్కొన్నారు. ఈ అధ్యయనం డయాబెటిక్ రెటినోపతి, గ్లాకోమా వంటి వ్యాధులకు రోగ నిర్ధారణ ఖచ్చితత్వాన్ని మెరుగుపరచడంలో సింథటిక్ డేటా యొక్క సామర్థ్యాన్ని ప్రదర్శించడమే గాక, క్లినికల్ స్కేలబిలిటీ, ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డులతో ఏకీకరణ, నైతిక కృత్రిమ మేధస్సు (ఏఐ) అప్లికేషన్లకు కూడా మార్గం సుగమం చేస్తుందని వివరించారు. గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ ప్రొఫెసర్ వీ.ఆర్. శాస్త్రి, అసోసియేట్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎన్. సీతారామయ్య, సీఎస్ఈ విభాగాధిపతి ప్రొఫెసర్ షేక్ మహబూబ్ బాషా, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు డాక్టర్ శ్రావణిదేవిని ప్రశంసించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



## దేశభక్తిని చాటిన తిరంగా యాత్ర

తార్నాక ఆగస్టు 12 (వాయిస్ టుడే): దేశ స్వాతంత్ర దినోత్సవం ఆగస్టు 15 పురస్కరించుకొని బిజెపి ఆధ్వర్యంలో మంగళవారం తార్నాకలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు నివాసం ముందు హర్ ఘర్ తిరంగా యాత్ర కోలాహలం భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేస్తూ ముందుకు కదిలారు బీజేపీ శ్రేణులు.. డివిజన్ బిజెపి అధ్యక్షులు ఉపేందర్ యాదవ్ ఆధ్వర్యంలో లాలాపేట ఇసుక భాయ్ వద్ద తిరంగా యాత్రను లాలాపేట శాంతినగర్ తార్నాక మానికేశ్వర్ నగర్ తదితర ప్రాంతాల్లో కొనసాగిన ఈ తిరంగా యాత్రలో పెద్ద ఎత్తున బిజెపి నాయకులు కార్యకర్తలు ద్విచక్ర వాహనాలతో ర్యాలీగా పాల్గొని దేశభక్తిని చాటారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు భరత్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి సారంగపాణి, సికింద్రాబాద్ కన్వీనర్ నాగేశ్వర్ రెడ్డి, బీజేపీ మహిళా నాయకురాలు జ్యోతి, అనూష, బీజేపీ నేతలు పోచయ్య యాదవ్, వేణు యాదవ్, జిల్లా కార్యదర్శి వీరన్న,బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ల సాధనకై ఈ నెల 31న బి.సి.ల యుద్ధ భేరి

### 42 శాతం బీసీ రిజర్వేషన్లతోనే ఎన్నికలకు వెళ్లాలి.



హైదరాబాద్ అగష్టు 12 (వాయిస్ టూ డే )బీ వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలకు ఎట్టి పరిస్థితులలో 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేస్తూ ఎన్నికలకు వెళ్లాలని జాతీయ బి.సి సంక్షేమ సంఘం అద్యక్షులు - రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య డిమాండ్ చేసారు. బి.సి రిజర్వేషన్ల సాధనకై ఈ నెల 31న బి.సి.ల యుద్ధ భేరి ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సందర్భంగా బి.సి.ల యుద్ధ భేరి పోస్టర్‌ను ఆవిష్కరించారు.పార్టీ పరంగా 42 శాతం టికెట్లు ఇస్తామంటే సరిపోదు. దీని వలన బీసీలకు ఉపయోగమే లేదు. లాభం కలగదు.

డబ్బున్న వారి ఎన్నికవుతాడు చట్ట పరంగానే హక్కుగా 42 శాతం ఇవ్వాలని అన్నారు. మంగళవారం కాచిగూడా లో పలు బిసి సంఘాల తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ రాష్ట్రంలోని బీసీ వాదం బలంగా ఉంది. ఇప్పుడు పెంచకపోతే మరి ఎప్పుడు పెరగదు. రిజర్వేషన్ల సమస్య గురించి చర్చించి కార్యాచరణ నిర్ణయించడానికి ఆగష్టు 30న బీసీల యుద్ధటిం మహానిభ రవీంద్రభారతిలో ఏర్పాటు చేయాలని నిర్ణయించాం. ఈ సభకు రాష్ట్రంలో అన్ని జిల్లాల ముఖ్య నాయకులు, రాష్ట్రస్థాయి నాయకులు పాల్గొన్నారని తెలిపారు. 42 శాతం రిజర్వేషన్లు సాధించేవరకు వదిలిపెట్టేది లేదని స్పష్టం చేసారు. ముఖ్యమంత్రి దేవంత్ రెడ్డి గాను బీసీ రిజర్వేషన్లు పెంచే విషయంలో మర్షణ వైఖరి అవలంబించకుండా సాధించే మార్గాలు పరిశీలించాలని సూచించారు.

అందుకు అఖిలపక్ష సమావేశాలు, బీసీ సంఘాల సమావేశాలు, న్యాయ నిపులలతో, అడ్వకేట్ ల సమావేశాలు జరిపి సమ అలోచన చేసి పరిష్కార మార్గాలు సాధించాలని కోరారు. ఇందుకోసం చట్టపరమైన, న్యాయపరమైన మార్గాలు పలకాలని కోరారు. బీసీ సంఘాలు, ప్రజాసంఘాలు చేయవలసిన కార్యక్రమం బీసీ రిజర్వేషన్లు సాధించాలంటే, సానుకూలంగా కేంద్రంలో ఉండి అఖిలపక్షంతో అన్ని రాజకీయ పార్టీలతో మాట్లాడి పరిష్కరించాలి సాదించాలి. కేంద్రంలో ఘర్షణ వైఖరితో ఉండడం, కేంద్ర మంత్రులను విమర్శించడం లాంటి చర్యలతో రిజర్వేషన్లు సాధించడానికి ఎలా సాధ్యం అవుతుంది. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే రిజర్వేషన్ సాధించడానికి మార్గాలు వెతకాలి ఘర్షణ వైఖరి కాదు. ఎ మాత్రం సరిపోదు. కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడానికి ఇష్టం లేక సమస్య ఎక్కదారి పట్టించడానికి ప్రయత్నం చేస్తుంది. కేంద్రంపై వ్యతిరేక ప్రచారం మానుకోవాలన్నారు. కేంద్రంపై పెట్టి తప్పించుకొని ప్రయత్నం చేస్తుంది. స్థానిక సంస్థల ఎన్నికలు జరపి అధికారం ఎవరికి యుంది. రాజ్యాంగం ప్రకారం రాష్ట్ర ప్రభుత్వానికి యుంది. బీసీ రిజర్వేషన్లు కూడా నిర్ణయించే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి యుంది. 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని కామారెడ్డి డిక్లరేషన్ ఎవరు చేసారు. కాంగ్రెస్ చేసింది. అమలు చేసి బాధ్యత కాంగ్రెసు BJPపై పెట్టి తప్పించుకొని ఆలోచన మానుకోవాలి. అన్ని పార్టీల మద్దతు కూడా తీసుకొని 42 శాతం రిజర్వేషన్ సాధించాలని కోరారు. సమావేశంలో జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, శ్రావణి, సుదాకర్, వేముల రామకృష్ణ, నీల వెంకటేష్ ,చిక్కుడు బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# నందిగామ, భానూర్, క్యాసారం గ్రామాలను ఇస్నాపూర్ మున్సిపాలిటీలో విలీనం చేయండి

### ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, పాలిటెక్నిక్ కళాశాలలకు త్వరితగతిన భూమి కేటాయింపులు చేయండి

### పాశమైలారం పరిధిలో కుంటలను కబ్జాల నుండి కాపాడండి

### జిల్లా కలెక్టర్ ప్రావీణ్యను కోరిన ఎమ్మెల్యే జిఎంఆర్




పటాన్చెరు: పటాన్చెరు మండల పరిధిలోని భానూరు, నందిగామ, క్యాసారం గ్రామపంచాయతీలను సమగ్ర అభివృద్ధి కోసం ఇస్నాపూర్ మున్సిపాలిటీలో విలీనం చేయాలని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావిణ్యను పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. మంగళవారం సాయంత్రం సంగారెడ్డి లోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ తో ఎమ్మెల్యే జిఎంఆర్ సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా వివిధ అంశాలపై కలెక్టర్ తో చర్చించారు. ప్రధానంగా ప్రభుత్వం ఇటీవల పటాన్చెరు నియోజకవర్గం పరిధిలో ఇంద్రేశం, జిన్నారం కేంద్రాలుగా నూతన మున్సిపాలిటీలను ఏర్పాటు చేయడంతో పాటు.. వీటి పరిధిలోని గ్రామాలను డీ నోటిఫికేషన్ చేస్తూ గెజిట్ విడుదల చేసిందని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో పటాన్చెరు మండల పరిషత్ పరిధిలోని మొత్తం 19 గ్రామపంచాయతీలలో భానూరు, నందిగామ, క్యాసారం గ్రామాలు మాత్రమే మండల పరిధిలో మిగిలిపోయాయని తెలిపారు. మిగిలిన గ్రామాలు ఇస్నాపూర్, ఇంద్రేశం మున్సిపాలిటీల పరిధిలోకి వెళ్ళాయని పేర్కొన్నారు. పైన పేర్కొన్న మూడు గ్రామాలు మరింత అభివృద్ధి, మెరుగైన పరిపాలన సౌలభ్యం కోసం ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలో విలీనం చేయాలని కోరారు. ఇందుకు సంబంధించిన ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని కోరారు. గతంలో కోరిన విధంగా నియోజకవర్గానికి నూతనంగా మంజూరైన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల భవనాల నిర్మాణం కోసం పటాన్చెరు రెవెన్యూ పరిధిలోని పోచారం గ్రామ పరిధిలో గల సర్వే నంబర్ 69లో త్వరితగతిన భూమి కేటాయింపులు చేయాలని మరోమారు విజ్ఞప్తి చేశారు. ఈ విద్యా సంవత్సరం నుండి పాలిటెక్నిక్ కళాశాలకు సంబంధించిన తరగతులు పటాన్చెరువు పట్టణంలోని డిగ్రీ కళాశాల భవనంలో ప్రారంభమయ్యాయని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. వచ్చే విద్యా సంవత్సరం లోపు భవన నిర్మాణాలు పూర్తయితే విద్యార్థులకు సౌకర్యవంతంగా ఉంటుందని తెలిపారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కోసం ప్రభుత్వం ఇప్పటికే 200 కోట్ల రూపాయలు నిధులు కేటాయించడంతో భూమి కేటాయించిన వెంటనే పనులు ప్రారంభించవచ్చని పేర్కొన్నారు. ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని పాశమైలారం గ్రామ పరిధిలో గల కొత్త కుంట, పాపాయిగూడ కుంట, గొల్లవానికుంట, ఉబ్బాని కుంట, వడ్లవానికుంట, ఆరోటోని కుంటల పరిధిలోని 39 ఎకరాల ఆరు గంటల భూమి పూర్తిగా ఆక్రములకు గురైందని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. కుంటలు ఆక్రమణలకు గురి కావడం మూలంగా వీటిపై ఆధారపడి జీవిస్తున్న మత్స్యకార కుటుంబాలు స్థానిక పరిశ్రమలలో కూలీలుగా పనిచేస్తూ కుటుంబాలను పోషించుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ఆరు కుంటల పరిధిలో ఆక్రమణలు తొలగించి చేపల పెంపకానికి అనువుగా తీర్చిదిద్దాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఇదే అంశంపై ఇప్పటికే హైడ్రా కమిషనర్ తో పాటు, నీటిపారుదల శాఖ ఇంజనీర్ ఇన్ చీఫ్ అధికారులకు సైతం విన్నవించడం జరిగిందని తెలిపారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ ప్రావిణ్య త్వరలోనే భూమి కేటాయింపులపై నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. పాశమైలారం గ్రామ పరిధిలో కుంటల అక్రమలపై వెంటనే విచారణ చేపడతామని తెలిపారు.

# ఉప్పల్ రహదారి పనులపై స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి..

## రేపటి నుంచే పనులు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు

### ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల్ల పరమేశ్వర్ రెడ్డి

### ఉప్పల్ రహదారిపై సీఎం రేవంత్ రెడ్డికి..మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి.. స్పందనలకు ధన్యవాదాలు తెలిపిన పరమేశ్వర్ రెడ్డి



ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- ఉప్పల్ లో ప్రధాన రోడ్డు సమస్య పరిష్కారం కానుంది. గుంతలు పడ్డ రహదారితో ప్రజల ఇబ్బందులు తొలగిపోనున్నాయి. రోడ్డు నిర్మాణం, అభివృద్ధి, మరమ్మతు పనుల విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి సీరియస్ గా తీసుకోవడంతో ఈ సమస్యకు పరిష్కారం లభించింది.రేపటి నుంచే రోడ్డు పనులను సమన్వయంతో చేపట్టి సకాలంలో పూర్తి చేయాలని ఆర్ అండ్ బి, జీహెచ్ఎంసి అధికారులను సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆదేశించారు.ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ మందుముల పరమేశ్వర్‌రెడ్డి ఉప్పల్ రోడ్ విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి దృష్టికి తీసుకెళ్లిన విషయం తెలిసిందే. వీరిద్దరూ కూడా సానుకూలంగా స్పందించారు. పరమేశ్వర్‌రెడ్డి సోమవారమే ఈ రోడ్డును జీహెచ్ఎంసీకి అప్పగించాలని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని కోరడంతో సానుకూలంగా స్పందించిన విషయం తెలిసిందే. మంత్రి వెంకటరెడ్డి ఆదేశాలతో జీహెచ్ఎంసీ కమిషనర్ కర్ణన్ రహదారిని నిర్మించేందుకు ఒకే చెప్పారు.మంగళవారం పరమేశ్వర్‌రెడ్డి ఆర్ అండ్ బీ చీఫ్ ధర్మారెడ్డిని సైతం కలిసి ఉప్పల్ రోడ్డు విషయాన్ని వివరించారు. ఎలివేటెడ్ కారిడార్‌తో సంబంధం లేకుండా రోడ్డు నిర్మాణం, అభివృద్ధి, మరమ్మతు పనులను వెంటనే చేపట్టాలని కోరారు. దీంతో ధర్మారెడ్డి సైతం పనులను చేపట్టేందుకు ఒకే చెప్పారు.

**అసలు నేపథ్యం ఇది..**

ఉప్పల్ -నారపల్లి మధ్యలో చేపట్టిన ఎలివేటెడ్ కారిడార్ పనులతో ఉప్పల్‌లో వరంగల్ జాతీయ రహదారి అధ్వాన్నంగా మారింది. వర్షాకాలంలో వరద, బురద.. వేసవిలో దుమ్ము చెలరేగుతుంది. ఉప్పల్‌లో వరంగల్ జాతీయ రహదారి నేషనల్ హైవేస్, ఆర్ అండ్ బీ కంట్రోల్‌లో ఉంది. ఏదైనా రోడ్డు అభివృద్ధి, మరమ్మతు పనులనే ఈ రెండు విభాగాలే చేపట్టాలి. ఉప్పల్‌లో ఈ రెండు విభాగాలు ఎలాంటి పనులను చేపట్టకపోవడంతో రహదారి పరిస్థితి దుర్భరంగా ఉంది. ఇదే విషయాన్ని ముందుగా పరమేశ్వర్‌రెడ్డి మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఆర్ అండ్ బీ, నేషనల్ హైవేస్ నుంచి ఎన్‌ఓసీ తీసుకొని ఈ పనులను జీహెచ్ఎంసీకి అప్పగించాలని కోరారు. మంత్రి సానుకూలంగా స్పందించడమే కాకుండా వెంటనే జీహెచ్ఎంసీ కమిషనర్ కర్ణన్‌కు, ఆర్ అండ్ బీ ఉన్నతాధికారి ధర్మారెడ్డికి మంత్రి ఇదే విషయాన్ని చెప్పారు.సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక దృష్టి సారించడంతో ప్రభుత్వ యంత్రాంగం కదిలింది. పరమేశ్వర్‌రెడ్డి చూపిన చిన్న చొరవతో లక్షలాది మంది కష్టాలు తీరనున్నాయి. ఇలాంటి పరిస్థితిలో ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జీ మందుముల పరమేశ్వర్‌రెడ్డి చేసిన కృషి ఫలించింది. పరమేశ్వర్ రెడ్డి కృషి ఫలితంతో ఉప్పల్, బోడుప్పల్ మేడిపల్లి,నారపల్లి, ఆయా జిల్లాలకు చెందిన ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ఐక్యతతోనే హక్కుల సాధన..
# అన్ని సంఘాలతో కలిసి నడిస్తేనే న్యాయం

మన డిమాండ్ల సాధనకు రాజకీయ జెఏసి..

మేధావులు, మన సంఘాలతో రౌండ్ టేబుల్ సమావేశం..

స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుదాం..

ముదిరాజ్‌ల అభ్యున్నతికి కాంగ్రెస్ కట్టుబడి ఉంది..

బీసీ డీ నుంచి బీసీ ఏలోకి మార్చేలా ముఖ్యమంత్రి రేవంత్ ను ఒప్పిద్దాం...

నీలం మధు ముదిరాజ్..

**TMPS ఆవిర్భావ సభ గ్రాండ్ సక్సెస్...**

**రాష్ట్ర నలుమూలల నుంచి వేలాదిగా వచ్చిన ముదిరాజులు..**

**TMPS లోగో ఆవిష్కరించిన నీలం..**

**ఎర్ర సత్యం వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు..**

**25 మంది PHD స్కాలర్స్‌కి ఘన సత్కారం**




అన్ని ముదిరాజ్ సంఘాలు ఐక్యతతో ముందుకు సాగితేనే మన జాతి హక్కులు సాధించుకోవడం సాధ్యపడుతుందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. మంగళవారం హైదరాబాద్ మేడ్చల్ పరిధిలోని కండ్లకోయ నిమ్మల కన్వెన్షన్ హాల్లో జరిగిన తెలంగాణ ముదిరాజ్ పోరాట సమితి (TMPS) ఆవిర్భావ సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ముదిరాజ్ హక్కుల కోసం పోరాడిన మహానేత స్వర్గీయ ఎర్ర సత్యం వర్ధంతిని పురస్కరించుకుని ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ముదిరాజ్ సమాజానికి చెందిన Phd పూర్తి చేసిన 25 మంది స్కాలర్స్ ను సత్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో నీలం మధు మాట్లాడుతూ ముదిరాజ్ జాతి హక్కుల సాధనకు తెలంగాణ ముదిరాజ్ పోరాట సమితి ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. మత్స్యకారుల దిర్ఘకాలిక సమస్యల పరిష్కారమే ప్రధాన ఎజెండాగా టిఎంపిఎస్ ను ఏర్పాటును తను స్వాగతిస్తున్నానని ఈ సంస్థకు తన సంపూర్ణ మద్దతు అందిస్తానని స్పష్టం చేశారు. మన ముదిరాజ్ జాతి మనుగడ కోసం మన హక్కుల సాధన కోసం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సంఘాలన్నీ ఒకే తాటిపైకి వచ్చి ఉద్యమించేలా టీఎంపీఎస్ చొరవ తీసుకోవాలని సూచించారు. ఐక్యమత్యంతో ముందుకు సాగితేనే మన హక్కులని సాధించుకోవచ్చన్నారు. అందుకు ప్రతి ముదిరాజ్ బిడ్డ కలిసి రావాలని విజ్ఞప్తి చేశారు. ఒకప్పుడు మన జాతి బిడ్డలు రాజకీయంగా ఎదగకుండా కుట్రలు చేశారని ఆ కుట్రలను చేధించుకుని మనం రాజకీయంగా ఎదగాలన్నారు. తెలంగాణ రాష్ట్ర జనాభాలో మెజార్టీగా ఉన్న ముదిరాజులు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటి ఎంపీపీలుగా, జడ్పిటిసిలుగా, సర్పంచులు గా రాణించాలన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల నాటికి పది నుంచి 15 మంది ఎంపీలుగా ఎమ్మెల్యేలుగా మన జాతి బిడ్డలు పోటీ చేసేలా ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగాలన్నారు. మన హక్కుల సాధన తో పాటు రాజకీయంగా మన జాతి బిడ్డలు రాణించాలంటే రాజకీయ జేఏసీగా ఏర్పడాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. అందుకు మన జాతి మేధావులతో పాటు అన్ని సంఘాలతో కలిసి రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించుకుని అందరి సలహాలు సూచనలతో ముందుకు సాగుదామని తెలిపారు. గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు కామారెడ్డి డిక్లరేషన్ లో కాంగ్రెస్ పార్టీ మన ముదిరాజ్ కులాన్ని బీసీడీ నుంచి బీసీల ఎలోకి మార్చుతామని స్పష్టమైన హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. తెలంగాణను పాలించిన గత ముఖ్యమంత్రి ఎన్నడు మన ముదిరాజుల అభ్యున్నతి కోసం మన హక్కుల కోసం ఏనాడు మాట్లాడలేదని ఎద్దేవా చేశారు. కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిసారి మన ముదిరాజుల అభ్యున్నతి కోసం కృషి చేయడమే కాకుండా మన బిడ్డలకు రాజకీయ అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తున్నాడని కొనియాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మద్దతుతో మన ప్రధాన డిమాండ్ అయిన బీసీ డీ నుంచి బీసీ ఏ లోకి మార్చే ప్రక్రియ ను ప్రారంభించేందుకు కృషి చేస్తానన్నారు. అందుకుగాను త్వరలో మన జాతి మేధావులు, వ్యాపారులు, సంఘాలతో కలిసి ముఖ్యమంత్రిని కలుద్దామని విజ్ఞప్తి చేశారు. గీత కార్మికులలో 50 ఏళ్లు దాటిన వారికి ఇస్తున్న పెన్షన్ మాదిరిగానే మత్స్యకారులకు పెన్షన్ సౌకర్యం కల్పించేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడి మత్స్యకారులకు పెన్షన్ అందించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో %వీరా% రాష్ట్ర, జిల్లా, మండల కార్యవర్గం,వివిధ జిల్లాల మత్స్యశాఖ అధ్యక్షులు,రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చిన వేలాది ముదిరాజులు, తదితరులు పాల్గొన్నారు..




వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : ఈ భూమి మీద ప్రకృతి ఇచ్చిన వరం గాలి. మనం పీల్చే గాలిలో ఎంతవరకు నాణ్యత ఉంది. దీని గురించి ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలి అనే ఉద్దేశంతో ఆగస్టు 15న స్వతంత్ర దినోత్సవం రోజున ఉదయం 6:00 గంటలకు, పటాన్చెరువు ప్రభుత్వ ఆసుపత్రి పక్కన నిర్వహించే ఈ 2K Runలో పాల్గొనదలచిన వారు కింద ఇచ్చిన లింకు ద్వారా రిజిస్టర్ చేసుకోగలరు. మార్పు కోసం MDR ఫౌండేషన్ ముందడుగు.

నమోదు చేసుకోవడానికి & మా వాట్సాప్ గ్రూపులో చేరండి.

పోస్టర్‌లో ఉన్న QR కోడ్ స్కాన్ చేయండి లేదా క్రింది లింక్‌లపై క్లిక్ చేయండి:

సంప్రదించండి: 8074519163

pollutionfreepatancheru@gmail.com

నమోదు చేసుకోండి: https://forms.gle/3AeYHa1go1P36Tud8.

వాట్సాప్ గ్రూప్‌లో చేరండి:.

https://chat.whatsapp.com/Iw8kqbItk7L4ye38vHCXHV?modeRac_t.

## పేదల పాలిట గొప్ప వరం ముఖ్య మంత్రి సహాయ నిధి: బండి రమేష్

### 2,32,500 రూపాయల ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులు అందజేత



కూకట్‌పల్లి, ఆగష్టు 12(వాయిస్ టుడే): కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట సర్కిల్ ఫతేనగర్ డివిజన్ ఊలోని ఫతేనగర్ కి చెందిన,1) పొద్దుటూరి నాగమణి కి వైఫ్/ఆఫ్ రాధాకృష్ణ 65,000/–రూపాయల చెక్కు, 2) మూసాపేట్ కి చెందిన టీ కే రాజా కేర్/ఆఫ్టి కుప్పు స్వామి 60,000/– రూపాయల చెక్కు, 3) బాలనగర్ కి చెందిన గుంపు వాసుదేవరావు సన్/ఆఫ్ లక్ష్మీనారాయణ కి 60,000/– రూపాయల చెక్కు, 4) బాలనగర్ కి చెందిన జుబేదా బేగం వైఫ్/ఆఫ్ మొహమ్మద్ చాంద్ కి 47,500/– రూపాయల చెక్కులు మంజూరైనవి. కూకట్ పల్లి టిపిసిసి ఉపాధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ ద్వారా ముఖ్యమంత్రి సహాయనిదికి ధరఖాస్తు చేసుకోగ 2,32,500/– రూపాయలు మంజురు అయినవి. చెక్కులను బండి రమేష్ చేతులమీదుగా మంగళవారం రోజున కూకట్ పల్లి నియోజకవర్గం హేమ దుర్గ భవన్ లో గల కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, సునీల్ యాదవ్ , గోపాల్ చౌదరి, కర్క నాగరాజ్,జావీద్, సలీం, సోను ,శ్రీనివాస్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బండి రమేష్ కి కృతజ్ఞతలు తెలియజేశారు....



## గ్రామపంచాయతీ కార్మికులను వెంటనే ఆన్లైన్లో పేరు నమోదు చేయాలి

### – గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గణపతి రెడ్డి

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):– గ్రామపంచాయతీ కార్మికుల ఆన్లైన్లో లేని వారి పేర్లను వెంటనే ఆన్లైన్లో నమోదు చేయాలని గ్రామపంచాయతీ అండ్ ఎంప్లాయ్ గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గణపతి రెడ్డి అన్నారు. మంగళవారంరోజున సిఐటి ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏళ్ల తరబడిగా గ్రామాలలో పంచాయతీ కార్మికులుగా పనిచేస్తున్నారని పేర్లు నమోదు చేసుకోకపోవడం వల్ల కార్మికులు అనేక ఇబ్బందులు పడుతున్నారని మల్టీ పర్పస్ విధానమనే పేరుతో ఆన్లైన్లో పేరు లేని వారికి వేతనాలు చెల్లించడం లేదని గ్రామపంచాయతీలో పనిచేస్తున్న కార్మికులు అట్టడుగు వర్గాల సంబంధించిన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు సంబంధించిన వారిని పేర్లు లేవనే పేరుతో వేతనాలు చెల్లించకపోవడంతో కుటుంబాల్లో ఆర్థికంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేస్తే గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కారం చేస్తామని చెప్పి సంవత్సరం గడుస్తా పూర్తవుతున్న గ్రామపంచాయతీ కార్మికులకు సకాలంలో వేతనాలు చెల్లించడం లేదని వారి సమస్యలు నిర్లక్ష్యం చేయడం జరుగుతుందని కనీసం ఆన్లైన్లో పేరు లేని వాళ్లకు కార్మికుల పేర్లను ఆన్లైన్లో నమోదు చేయడం కూడా జరుగుతుందన్నారు. వెంటనే ఆన్లైన్లో పేరు లేని కార్మికుల పేర్లు నమోదు చేయాలని కనీస వేతనం చెల్లించాలని బకాయిగా ఉన్న వేతనాలు చెల్లించాలని పెరుగుతున్న ధరలకు అనుకూలంగా వేతనాలు పెంచాలని ఇతరుల వేధింపులు ఆపాలని ప్రమోషన్లు కల్పించాలని ప్రమోషన్లు కల్పించాలని ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని కార్మికులందరికీ కనీస కార్మిక చట్టాలు అమలు చేయాలని వారి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా పంచాయతీరాజ్ అధికారి సునందకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ మహిళా రాష్ట్ర కన్వీనర్ పొట్ట యాదమ్మ సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దాసరి పాండు కల్లూరు మల్లేశం గ్రామపంచాయతీ వర్కర్స్ అయిన ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వందల భిక్షం గడ్డం ఈశ్వర్ నాయకులు యాదగిరి నరసింహ బాబు బాలాజ్ రాము వీరస్వామి లక్ష్మీ విజయ బలే పెల్లి సామి స్వామి చంద్రకాంత్ లక్ష్మి నరస లక్ష్మి తదితరులు పాల్గొన్నారు జగతయ్య రామలింగం లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ రాఘవేంద్ర స్వామి 354వ ఆరాధన ఉత్సవాలు వైభవం

### – ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి



భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):– శ్రీశ్రీశ్రీ రాఘవేంద్ర స్వామి 354వ ఆరాధన ఉత్సవాలు వైభవంగా ముగిశాయి.ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి.హబ్సిగూడ డివిజన్ గణేష్ నగర్ లో గల రాఘవేంద్ర స్వామి దేవాలయం లో శ్రీ శ్రీ శ్రీ రాఘవేంద్ర స్వామి 354వ ఆరాధన ఉత్సవాల సందర్భంగా స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఉన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ స్వామి వారి ఆశీస్సులతో అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎక్స్ ప్లోజివ్ కంపెనీలో కంపెనీ యజమాన్యం జాగ్రత్తలు వహించాలి : ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

### ఎక్స్ ప్లోజివ్ కంపెనీలో మృతి చెందిన సదానందం మృతదేహానికి సందర్శించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య



భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):– ఎక్స్ ప్లోజివ్ కంపెనీలో మృతి చెందిన సదానందం మృతదేహానికి ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య నివాళులర్పించారు. యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం పెద్ద కందుకూరులోని ప్రీమియర్ ఎక్స్ ప్లోజివ్ కంపెనీ లో ఇవాళ మరోప్రమాదం చోటు చేసుకొని సదానందం,అనే కార్మికుడు మృతి చెందారు. ఈ ప్రమాదం పట్ల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. భువనగిరి ఏరియా ఆసుపత్రిలో సదానందం మృతదేహాన్ని చూసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రీమియర్ ఎక్స్ ప్లోజివ్ కంపెనీలో తరచూ ఇలాంటి ప్రమాదాలు జరగడం బాధాకరమని, ఎక్స్ ప్లోజివ్ కంపెనీ యాజమాన్యం జాగ్రత్తలు పాటించాలని సూచించారు.కంపెనీలో మిషినరిని పర్యవేక్షించి కొత్త టెక్నాలజీ మిషినరీ ఇంప్లిమెంట్ చేయాలని తెలిపారు.. మృతి చెందిన కుటుంబానికి కంపెనీ యజమాన్యం ఆదుకోవాలని అన్నారు.ఈ ప్రమాదం పట్ల ప్రత్యేక దర్యాప్తు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.



## శ్రీ గణేష్ గడ్డ సిద్ధి గణపతి దేవస్థానంలో అంగారక సంకష్ట చతుర్ధి ప్రత్యేక పూజలు



పటాన్ చెరు మండలం రుద్రారం : శ్రీ గణేష్ గడ్డ సిద్ధ గణపతి దేవస్థానంలో నేడు మహా అంగారక సంకష్ట చతుర్థి ప్రత్యేక పూజలు నిర్వహించినా ఆయన అర్చకులు అనంతరం మాట్లాడుతూ శ్రీ గణేష్ గడ్డ సిద్ధి గణపతి ప్రస్థానంలో నేడు శ్రావణమాసం మంగళవారం మహా అంగారక సంకష్టహర చతుర్దశి పురస్కరించుకొని ఉదయం ప్రత్యేక అభిషేకం సింధూర దర్ప పూలతో విశేష అలంకరణ నిజస్వరూపంతో దర్శనమిస్తున్న సిద్ది గణపతి రోజు సాయంత్రం వారి సంఖ్యలో భక్తుల కుటుంబ సభ్యులతో సిద్ది గణపతి వ్రతం నిర్వహించిన ఆలయ అర్చకులు నిర్వాహకులు ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమాన్ని పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ సిబ్బంది పాలకమండలి చైర్మన్ సభ్యులు, అర్చకులు, సిబ్బంది, భక్తులు గ్రామ పెద్దలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
బుధవారం, 13 ఆగష్టు 2025



## ఎగ్గిడి సంపత్ కుటుంబానికి అండగా తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం

### రాష్ట్ర ప్రభుత్వ విప్పు బీర్ల ఐలయ్య

### లక్ష రూపాయల సహాయం అందజేసిన తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం నాయకులు

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలో ఎగ్గిడి సంపత్ కురుమ అనే గొర్రెల కాపరి యొక్క వంద గొర్రెలు కుక్కల దాడి వల్ల మృతి చెందడం జరిగింది.ఈ విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం అధ్యక్షుడు ఎగ్గె మల్లేశం, రాష్ట్ర కురుమ సంఘం నాయకులు క్యామ మల్లేశ, మంగళవారం రోజు కురుమ సంఘం సభ్యుల సమక్షంలో ఆ కుటుంబాన్ని పరామర్శించారు. ప్రమాదం ఎలా జరిగిందో తెలుసుకొని ఓదార్చి, వారికి లక్ష రూపాయల ఆర్థిక సహాయన్నీ రాష్ట్ర కురుమ సంఘం ఆధ్వర్యంలో అందజేశారు. బీర్ల అయిలయ్య సంబంధిత అధికారులకు చరవాణి ద్వారా విషయాన్ని తెలిపి,ప్రభుత్వం నుండి సహాయం అందవిధంగా చేయాలన్నారు.



## తెలంగాణ రాష్ట్రంలోనే ఆలేరును ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో నెంబర్ వన్ గా తీర్చిదిద్దుతా

### - ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- ఆలేరు పట్టణంలో మండల ప్రజపరిషత్ కార్యాలయంలో నిర్మించిన ఇందిరమ్మ నమూనా ఇల్లును తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా అధికారులకు శుభాకాంక్షలు తెలిపి ఆలేరు నియోజకవర్గాన్ని , తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో నెంబర్ వన్ గా తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు. మార్నింగ్ వాక్ వల్ల లబ్ధిదారులు ఇలా నిర్మాణాలను త్వరితగడుతున్న చేపట్టడం జరుగుతుందని తెలిపారు.



## నిర్లక్ష్యంతోనే వరుస ప్రమాదాలు

### కంపెనీలో కార్మికుల భద్రత గాలికి

### ప్రభుత్వాలు జోక్యం చేసుకోవాలని అశోక్ గౌడ్ డిమాండ్

యాదగిరిగుట్ట ఆగస్టు 12 (వాయిస్ టుడే): ప్రీమియర్ ఎక్స్ప్లోజివ్ కంపెనీలో ఇటీవల చోటు చేసుకున్న ప్రమాదంలో సదానందం అనే కార్మికుడు మృతి చెందిన విషయం తెలుసుకొని మంగళవారం బిజెపి జిల్లా అధ్యక్షులు అశోక్ గౌడ్ భువనగిరిలో కార్మికుడి మృత దేహాన్ని పరిశీలించి, కుటుంబ సభ్యులను ఓదార్చారు. అనంతరం కందుకూరులో నీ కంపెనీకి వెళ్లి ప్రమాద స్థలాన్ని పరిశీలించారు. ప్రమాదానికి గల కారణాలపై అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు అశోక్ గౌడ్ మాట్లాడుతూ సుమారు ఆరు నెలల నుండి ఎన్నో ప్రమాదాలు జరుగుతున్న కూడా కంపెనీ యాజమాన్యం పూర్తి నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. కార్మికుల భద్రతను గాలికి వదిలేసి డబ్బే ప్రధానంగా ఈ కంపెనీ వ్యవహరిస్తుందంటూ మండిపడ్డారు. గతంలో చూసుకుంటే కాటేపల్లి మరియు పెద్ద కందుకూరులో ఎన్నో ప్రమాదాలు జరిగి కార్మికులు మృత్యువాత పడడం జరిగిందని, రాజకీయ నాయకులకు అధికార పార్టీ నాయకులకు వీళ్లు తాయిలాలు ప్రకటిస్తూ భద్రతను గాలికి వ వదిలేశారని విమర్శించారు. ఇప్పుడు ఉన్న పరిస్థితుల్లో ఇంటి నుండి వెళ్లినటువంటి కార్మికుల యొక్క కుటుంబం ఇంటికి వస్తాడా రాడా అని ఎదురుచూసేటువంటి భయంకరమైన పరిస్థితి ఈ కంపెనీలో నెలకొందని విచారణ వ్యక్తం చేశారు. ప్రమాదాలు జరిగినప్పుడు నష్టపరిహారం ఇచ్చి చేతులు దులిపేసుకోవడం జరుగుతుందన్నారు. దీనిపై ఉన్నత స్థాయి దర్యాప్తు సంస్థలు ఏం చేస్తున్నట్టు, మరి వీరి పర్యవేక్షణ ఉందా లేదా అని ఈ సందర్భంగా ఆయన ప్రశ్నించారు. తక్షణం ఆ కార్మికుడి కుటుంబానికి రూపాయలు 2 కోట్ల ఎక్సగ్రేషియా ప్రకటించి, ఆ కుటుంబంలో ఒకరికి పర్మినెంట్ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కాదూరి అచ్చయ్య మండల మాజీ అధ్యక్షులు గుంటుపల్లి సత్యం పట్టణ అధ్యక్షులు కర్రె ప్రవీణ్ పట్టణ జిల్లా కౌన్సిల్ నెంబర్ మహేష్ ప్రధాన కార్యదర్శి మందోజు నరేష్ ,బుచ్చిబాబు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరవేయండి

### హర్ ఘర్ తిరంగా ప్రోగ్రాంలను సక్సెస్ చేయండి.

### మండల కార్యాలయాలన్నీ ఒకే చోట ఏర్పాటు చేయాలి

### కొత్తపల్లి బిజెపి మండల అధ్యక్షుడు కుంట తిరుపతి



కరీంనగర్,ఆగస్టు 12(వాయిస్ టుడే): ఆగస్టు15 స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరవేసేలా చూడాలని కొత్తపల్లి బిజెపి మండలాధ్యక్షుడు కుంట తిరుపతి పిలుపునిచ్చారు.భారతీయ జనతా పార్టీ సూచన మేరకు కొత్తపల్లి రూరల్ మండల శాఖ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా బైక్ ర్యాలీ ఖాజీపూర్ చౌరస్తా నుండి బావుపేట గ్రామంలోని అంగడి బజార్ వరకు నిర్వహించారు.ఈ సందర్భంగా కుంట తిరుపతి మాట్లాడుతూ ప్రజలతో కలిసి తిరంగా యాత్ర కార్యక్రమాలు నిర్వహించి,దేశ సమైక్యత సమగ్రత కోసం ప్రతిజ్ఞ చేయాలని సూచించారు. ముఖ్యంగా ఆపరేషన్ సింధూర్ దేశానికి గర్వకారణంగా నిలిచిందన్నారు.యావత్ ప్రపంచమే భారత్ ధైర్య సాహసాలు,శక్తి సామర్థ్యాలను చూసి నివ్వరపోయిందన్నారు.ఆపరేషన్ సింధూర్ తో దేశ ఖ్యాతి విశ్వంలో మార్మోగిపోతుందన్నారు.అందుకే. పంద్రాగస్టు వేడుకలను మరింత ఘనంగా నిర్వహించేలా పార్టీ నాయకత్వం కార్యక్రమాలను రూపొందించింది అన్నారు. అందులో భాగంగా ఆగస్టు 10 నుండి 15 వరకు నిర్వహించే కార్యక్రమంలో మన త్రివిధ దళాలను ప్రశంసిస్తూ,వీరుల త్యాగాలను గుర్తించాలని సూచించారు.13 నుండి 15వ తేదీ వరకు పార్టీ కార్యకర్తలు అందరి ఇంటిపై, కార్యాలయాల భవనాలపై త్రివర్ణ పతాకం ఎగరవేయాలని, సాధ్యమైనంతవరకు పిల్లల చేత జెండాలు ఎగర వేయించాలన్నారు.14 వరకు స్వాతంత్ర పోరాటకు స్మారక చిహ్నాలు,స్వాతంత్ర ఉద్యమంలో ప్రాముఖ్యత కలిగిన ప్రదేశాలు,యుద్ధ స్మారక చిహ్నాల చుట్టూ పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టాలని,అన్ని ప్రాంతాలలో స్వచ్ఛతా కార్యక్రమాలు చేపట్టి, మహనీయులకు పూలమాలలు వేసి నివాళులు అర్పించాలని అన్నారు. ప్రోగ్రాంలో భాగంగా మండల సమస్యలపై కుంట తిరుపతి మాట్లాడారు.అలాగే కొత్తపల్లి మండల ప్రభుత్వ కార్యాలయాలన్నింటినీ ఒకే చోట ఏర్పాటు చేయాలని కోరుతూ ఎమ్మార్వోకు వినతిపత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు కదార్ల రతన్,రమేష్ ,కుమార్,కోమటిరెడ్డి అంజన్ కుమార్,వేముల అనిల్ కుమార్,సోమినేని కర్ణాకర్,గుడిసెల రంజిత్,కుమార్,పోర్తి అనిల్,బోనాల నరేష్,కదారి శ్రీనివాస్ ,ఇల్లందు ఆనంద్,బైరెడ్డి వంశీ, మెరుగు మల్లేశం, బూత్ అధ్యక్షులు పాల్గొన్నారు.

## కరీంనగర్ పట్టణంలో నిర్వహించ తలపెట్టిన కరీంనగర్ జిల్లా బిసి కదన బేరి వాయిదా

### మాజీ మంత్రి గంగుల కమలాకర్



కరీంనగర్, ఆగస్టు 12(వాయిస్ టుడే): వెనుకబడిన తరగతులకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయుటకు ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతూ కరీంనగర్ పట్టణంలో కరీంనగర్ పూర్వ జిల్లా భారత రాష్ట్ర సమితి పార్టీ ఆధ్వర్యంలో బీసీ కథనభేరి కార్యక్రమం నిర్వహించుటకు ఏర్పాట్లు జరుగుతున్నాయి.కానీ ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో తేదీ 14, 15, 16, మరియు 17 రోజులలో అతి భారీ వర్షాలు పడే అవకాశమున్నట్లు ప్రభుత్వ వాతావరణ శాఖ సూచనలు మేరకు మరియు ప్రభుత్వ ముందస్తు హెచ్చరికల దృష్ట్యా 14 తేదిన భారత రాష్ట్ర సమితి పూర్వపు జిల్లా ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన బిసి కథన బేరి వాయిదా వేస్తున్నామని మాజీ మంత్రి ఎంఎల్ఏ గంగుల కమలాకర్ తెలిపారు.తదుపరి వాతావరణం అనుకూలించిన తదుపరి నిర్వహించుటకు చర్యలు తీసుకుంటామని,కావున భారత రాష్ట్ర సమితి కార్యకర్తలు మరియు బారాస అభిమానులు గమనించగలరనీ కోరుతున్నామని మాజీ మంత్రి తెలిపారు.




## ఎన్నికల నోటిఫికేషన్లోపు మహిళా కాంగ్రెస్ కమిటీలన్నీ పూర్తి చేయాలి

### జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్న రెడ్డి

కరీంనగర్,ఆగస్టు 12(వాయిస్ టుడే): కరీంనగర్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్న రెడ్డి ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా మహిళా కాంగ్రెస్ సమీక్ష సమావేశం ఇందిరా భవన్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా సత్య ప్రసన్న రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీత రావు ఆదేశాల మేరకు కరీంనగర్ జిల్లా స్థాయి మరియు మండల.గ్రామ బ్లాక్ , కమిటీలు స్థానిక ఎన్నికల నోటిఫికేషన్ లోపు పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి మహిళకు వివరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలోని ప్రభుత్వం కొత్తగా పది లక్షలకు పైగా రేషన్ కార్డులు అందజేయడంతో పాటు ,ఉచిత బస్సు,ఉచిత కరెంటు,మరియు సన్నబియ్యంతో పేదల కడుపు నింపుతున్న విషయాన్ని గర్వంగా ప్రచారం చేయాలని మహిళా కాంగ్రెస్ నేతలకు సూచించారు.స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయం సాధించే దిశగా కష్టపడాలని కోరారు అదేవిధంగా జనాభాలో సగభాగం ఉన్న మహిళలు రాజకీయంగా చాలా వెనుకబడి ఉన్నారని స్థానిక సంస్థలలో 50% మహిళా ప్రతినిధులు ఉన్నట్లుగా శాసనసభలో మరియు పార్లమెంటులో 50శాతం మహిళ సభ్యులు ఉండేటట్లు ప్రతి ఒక్కరు పోరాటం చేయాలని కోరారు జిల్లాలో నామినేట్ పదవుల్లో 50 శాతం పదవులు మహిళలకు కేటాయించాలని మహిళా కాంగ్రెస్లో కష్టపడ్డ మహిళా నేతలను గుర్తించి స్థానిక సంస్థల ఎన్నికలలో టికెట్ ఇచ్చే విధంగా ప్రయత్నం చేస్తా నని హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో గాజుల సుకన్య కరీంనగర్ జిల్లా మహిళా కాంగ్రెస్ ఇంచార్జ్ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్, రాష్ట్ర మహిళా కార్యదర్శి వంగల కళ్యాణి,కరీంనగర్ జిల్లా పట్టణ మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు, కరీంనగర్ జిల్లా మహిళా కాంగ్రెస్ కమిటీ సభ్యులు,మండల కమిటీలు, బ్లాక్ కమిటీలు పట్టణ కమిటీలు బూత్ కమిటీల మెంబర్స్ పాల్గొన్నారు.



## వారంలోగా దళితుల భూసమస్య పరిష్కరించాలి

### అధికారులకు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి ఆదేశం

తిమ్మాపూర్, ఆగస్టు 12((వాయిస్ టుడే): తిమ్మాపూర్,గన్నేరువరం మండలాల పరిధిలోని జూగుండ్ల- గోపాలపూర్ గ్రామాల్లో నెలకొన్న భూసమస్యను వారం రోజుల్లోగా పరిష్కరించాలని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అధికారులను ఆదేశించారు.ఆ గ్రామాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి,అదనపు కలెక్టర్ లక్ష్మీకిరణ్,రెవెన్యూ డివిజనల్ అధికారి కె.మహేశ్వర్,జిల్లా సర్వే భూ రికార్డులశాఖ సహాయ సంచాలకునితో కలిసి సందర్శించి సమస్యాత్మకమైన 8 ఎకరాల స్థలాన్ని వారు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ గోపాలపూర్ గ్రామంలో ఒక రైతుకు,దళితులకు మధ్య భూవివాదం చాలా ఏళ్లుగా కొనసాగుతున్నదని,178 సర్వే నెంబర్ లో దళితులకు చెందిన 8 ఎకరాల భూమి రికార్డుల్లో తప్ప మోఖాపై లేదని, ఆ భూములు ఆక్రమణలకు గురైనదని దళితులు ఆందోళన చెందుతున్నారన్నారు.దళితుల భూమి విషయంలో ఇరు గ్రామాల్లో రగులుతున్న భూ సమస్యను పరిష్కరించాలనే ఉద్దేశంతోనే జిల్లా అధికార యంత్రాంగాన్ని ఇక్కడకు తీసుకు వచ్చినట్టు ఎమ్మెల్యే వివరించారు.ఆ 8 ఎకరాల కొలతలు,హద్దులు తేల్చాలని, ఇందుకోసం సత్వరమే భూ సర్వే చేపట్టాలని సంబంధిత అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. చాలా కాలంగా నలుగుతున్న భూసమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.ఈ విషయంలో ఎవరూ ఆందోళన చెందవద్దన్నారు.ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ మండల తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, గన్నేరువరం తహసీల్దార్ జె.నరేందర్, తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మీనారాయణ గౌడ్, మండల పార్టీ మాజీ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి,పార్టీ నాయకులు మామిడి అనిల్ కుమార్,బుధారపు శ్రీనివాస్,రెడ్డిగాని రాజు,ఉప్పులేటి రాజు,ఉప్పులేటి సతీష్,బాలయ్య, హసన్ పాల్గొన్నారు.




## కమాండ్ కంట్రోల్ సెంటర్లో అన్ని జిల్లాల కలెక్టర్లు, ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్

### పాల్గొన్న కరీంనగర్ అధికారులు

కరీంనగర్, ఆగస్టు 12(వాయిస్ టుడే): రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాల నేపథ్యంలో ముందస్తు చర్యలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు దిశానిర్దేశం చేశారు. కమాండ్ కంట్రోల్ సెంటర్ లో అన్ని జిల్లాల కలెక్టర్లు,ఉన్నతాధికారులతో మంత్రులు శ్రీధర్ బాబు,కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు,డీజీపీ జితేందర్ లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్ అశ్విని తనాజీ వకాడే, జిల్లా పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, మున్సిపల్ కమీషనర్ ప్రఫుల్ దేశాయ్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఇళ్ల నిర్మాణ పనులు వేగవంతానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలి

### సమీక్ష సమావేశంలో అధికారులకు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశం



తిమ్మాపూర్,ఆగస్టు 12(వాయిస్ టుడే): ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయడానికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అధికారులను ఆదేశించారు.ఎల్ఎండీ కాలనీలోని ప్రజాభవన్ లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పనుల పురోగతిపై నియోజకవర్గంలోని ఆరు మండలాలకు చెందిన ఎంపీడీవోలు, హౌసింగ్ అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మండలాల వారీగా ఇందిరమ్మ ఇంటి పథకం అమలు,ఇళ్ల నిర్మాణాల ప్రగతి వివరాలను తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ నియోజకవర్గంలో ఇందిమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని, ఇందుకోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు.లబ్ధిదారులంతా వెంటనే ఇళ్ల నిర్మాణాలు చేపట్టేలా చూడాలన్నారు. ఇప్పటి వరకు నిర్మాణాలు చేపట్టి వారి ఇళ్లను రద్దు చేసి ఇతరులకు ఇవ్వాలన్నారు. గృహనిర్మాణ సంస్థ అధికారులు, ఎంపీడీవోలు సమన్వయంతో ఇళ్ల నిర్మాణాల ప్రగతిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ లబ్ధిదారులకు తగు సూచనలు చేయాలన్నారు.బిల్లుల చెల్లింపుల్లో ఆలస్యం జరగకుండా చూసుకోవాలని అధికారులను ఎమ్మెల్యే కోరారు.ఈ సమావేశంలో ఎంపీడీవోలు వీవీ వరలక్ష్మి (మానకొండూర్),జి.కృష్ణప్రసాద్ (శంకరపట్నం),వి.సురేందర్ (తిమ్మాపూర్), డి.శ్రీనివాస్ (గన్నేరువరం), కె.ప్రవీణ్ ( బెజ్జంకి), వై.శశికళ (ఇల్లంతకుంట), ఆయా మండలాల హౌసింగ్ ఏఈలు, అధికారులు పాల్గొన్నారు.

## కాలనీ వాసులకు న్యాయం జరిగేలా చూడండి

### మాజీ మేయర్ సునీల్ రావు



కరీంనగర్, ఆగస్టు 12(వాయిస్ టుడే): కరీంనగర్ నగరం లోని మానేరు డ్యాం కట్ట కింద 30 ఏళ్లగా నివసిస్తున్న బతుకమ్మ కాలనీ,హస్నాపురం కాలనీ పేద కుటుంబాలకు ఇరిగేషన్ శాఖ జారీ చేసిన నోటీసుల గురించి మాజీ మేయర్, బీజేపీ నాయకులు యాదగిరి సునీల్ రావు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతిని కలిసి అందులో ప్రవేట్ ప్రాపర్టీ కొనుక్కున్న వాళ్లు మరియు గవర్నమెంట్ పట్టాలు ఇస్తే కట్టుకున్న వాళ్ళు ఉన్నారు అందరూ పేదవాళ్లు ఉన్నారు కాబట్టి పేదవాళ్లకు ఎలాంటి అన్యాయం జరగకుండా న్యాయం చేయాలని కోరారు.కలెక్టర్ సానుకూలంగా స్పందించి ఇరిగేషన్ శాఖ అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తా అని చెప్పారు. ఈ కార్యక్రమంలోమాజీ కార్పొరేటర్ చొప్పరి జయశ్రీ-వేణు, కాలనీవాసులు, మహిళలు పాల్గొన్నారు.

## ఢిల్లీలో జరిగిన డాక్టర్ కలాం స్టార్ట్ అప్ యూత్ అవార్డు కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి మైనార్టీ మోర్చా ప్రధాన కార్యదర్శి ఎండి ముజీబ్





కరీంనగర్,ఆగస్టు 12(వాయిస్ టుడే): బిజెపి మైనార్టీ మోర్చా ఆధ్వర్యంలో ఢిల్లీలో జరుగుతున్న ప్రతిష్టాత్మకమైన డాక్టర్ కలాం స్టార్టప్ యూత్ అవార్డు ప్రోగ్రాంలో రాష్ట్ర మైనార్టీ మోర్చా ప్రధాన కార్యదర్శి ఎండి ముజీబ్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా ముజీబ్ మాట్లాడుతూ 2024లో బిజెపి మైనార్టీ ఫ్రంట్ ద్వారా స్థాపించిన ఈ అవార్డు భారతదేశ మాజీ రాష్ట్రపతి, క్షిపని మనిషి, దర్శనికులు డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం వారసత్వాన్ని గౌరవించడం లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు.ఈ ప్రోగ్రాం ద్వారా యువ ఆవిష్కరణలు,వ్యవస్థాపకులను గుర్తించడానికి,ఆశయాలను ప్రేరేపించడానికి రూపొందించడం జరిగిందని తెలిపారు.డాక్టర్ అబ్దుల్ కలాం కలలు,ప్రధానమంత్రి నరేంద్ర మోడీ యువత పట్టుకున్న ఆశయాలకు అనుగుణంగా యువత సాధికారత, వ్యవస్థాపక అభివృద్ధిపై పరివర్తన విధానాలకు అనుగుణంగా , వికసిత్ భారత్ లక్ష్యాన్ని సాధించడంలో బలమైన భారతదేశ కోసం కలాం స్టార్టప్ ప్రోగ్రాం ఎంతో దోహదపడుతుందన్నారు.అందులో భాగంగా దేశంలోని అన్ని ప్రాంతాల నుండి అర్హత కలిగిన ఎంతోమంది పోటీపడ్డారని,వీటిలోప్రతిభావంతులైన ముస్లిం సమాజంతో సహా మైనార్టీ ర్గాలకు చెందిన 27 మంది యువకులకు కలాం అవార్డు ప్రధానం జరిగిందని ఆయన తెలిపారు.ఢిల్లీలో జరుగుతున్న కలాం స్టార్టప్ యూత్ అవార్డు ప్రోగ్రాంకు కరీంనగర్ నుండి దేశ రాజధానికి తరలి వెళ్లిన మైనార్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి ముజీబ్, ఉపాధ్యక్షులుబషీరుద్దీన్,కార్యదర్శి బల్బీర్ సింగ్ కేంద్రమంత్రి మండి సంజయ్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిశారు.



## వినాయక నవరాత్రి ఉత్సవాల కోసం ఏర్పాట్లు చేయండి

### మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం సమర్పించిన బిజెపి నేతలు

కరీంనగర్, ఆగస్టు 12((వాయిస్ టుడే): రాబోయే వినాయక చవితి నవరాత్రి ఉత్స వాలను పురస్కరించుకొని నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో తగిన ఏర్పాట్లను చేయాలని కోరుతూ బిజెపి నేతలు మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ కి వినతి పత్రం సమర్పించారు. నగరంలోని అనేక ప్రాంతాల్లో ఏర్పాటు చేసే వినాయక మండపాల వద్ద కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయడానికి మున్సిపల్ తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రధానంగా రోడ్లు, వీధి వాహనాలు దీపాలు, తాగునీటి సౌకర్యలను కల్పించా లన్నారు. నిమజ్జనం సందర్భంగా వినాయకులు తరలి వెళ్లే రహదారులపై దృష్టి సారించా లని, ఆ రహదారుల స్థితిగతులను తెలుసుకొని,ముఖ్యంగా గుంతల రోడ్లను యుద్ధ ప్రాతిపదికన పూడ్చడానికి చర్యలు తీసుకోవాలని బిజెపి నేతలు ఈ సందర్భంగా కమిషనర్‌కు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిలపు మంజుల - రమేష్, తాజా మాజీ కార్పొరేటర్లు వంగల శ్రీదేవి-పవన్, కొలగాని శ్రీనివాస్,కాసర్ల ఆనంద్,దురిశెట్టి అనుప్ , బండ సుమా-రమణారెడ్డి, కొలిపాక అంజయ్య,రాపర్తి ప్రసాద్, కొలిపాక శ్రీనివాస్, నాగసముద్రం ప్రవీణ్ పాల్గొన్నారు.

## మహాశక్తి ఆలయంలో సంకష్టహర చతుర్దశి అంగారక హెూమం

### భక్తుల సందడి, వేదఘోషల మధ్య ఆధ్యాత్మిక పర్వం

కరీంనగర్,ఆగస్టు 12(వాయిస్ టుడే): కరీంనగర్లోని మహాశక్తి ఆలయంలో మంగళవారం సంకష్టహర చతుర్దశి పుణ్య తిథి సందర్భంగా నిర్వహించిన అంగారక హెూమం విఘ్నేశ్వర స్వామి వేడుకలు భక్తి వైభవంతో సాగింది.వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య,అర్చకుల ఆధ్వర్యంలో అగ్నికి అహుతులు సమర్పించి, భక్తుల కష్టనష్టాలు తొలగి సౌభాగ్యం చేకూరాలని ప్రార్ధనలు చేశారు. అంగారక హెూమం ప్రాముఖ్యత అంగారక గ్రహ దోషాలను నివారించి, ధైర్యసాహసాలు, శత్రునాశనం, ఆరోగ్యం,ఐశ్వర్యం కలిగిస్తుందని విశ్వాసం.ఈ పుణ్య కార్యక్రమంలో పాల్గొనడం ద్వారా భక్తులు మనోశాంతి, దైవానుగ్రహం పొందుతారని తెలిపారు. పవిత్ర వాతావరణంలో మంగళహారతి హెూమం అనంతరం మహా మంగళహారతి, అభిషేకం,ప్రత్యేక పూజలు జరిగి,ఆలయ ప్రాంగణం ఘంటానాదాలు, వేదఘోషలు, భక్తుల నినాదాలతో మార్మోగిపోయింది. విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదం పంపిణీ చేయబడింది.భక్తుల ఆనందోత్సాహం ఉత్సాహంగా పాల్గొన్న భక్తులు ఈ పవిత్ర దినాన్ని జీవితాంతం మరిచి పోలేమని ఆనందం వ్యక్తం చేశారు. మహాశక్తి ఆలయం భక్తి,ఆధ్యాత్మికత,పుణ్యఫలాల సమ్మేళనానికి వేదికై నిలిచింది.



## స్వచ్ఛ హరిత విద్యాలయ రేటింగ్‌లో అన్ని పాఠశాలలు పాల్గొనాలి





### నేటి నుండి జిల్లాలో "బుధవారం బోధన"

### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్,ఆగస్టు 12(వాయిస్ టుడే): కేంద్ర విద్యా శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్వచ్ఛ హరిత విద్యాలయ రేటింగ్ లో జిల్లాలోని అన్ని పాఠశాలలు పాల్గొనాలని, అన్ని పాఠశాలలో బుధవారం నుండి "బుధవారం బోధన" అమలు చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు.స్వచ్ఛ హరిత విద్యాలయ నమోదు,బుధవారం బోధన,ఇంగ్లీష్ క్లబ్ తదితర అంశాలపై మండల విద్యాధికారులతో కలెక్టరేట్ లో మంగళవారం సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని పాఠశాలల్లో టాయిలెట్స్,తాగునీటి సౌకర్యం తదితర వివరాలు స్వచ్ఛ హరిత విద్యాలయ యాప్‌లో నమోదు చేయాలన్నారు. విద్యార్థులు అవలంబిస్తున్న హ్యాండ్ వాష్ విధానం, విద్యార్థుల స్వీయ అభివృద్ధి, జీవన నైపుణ్యంలో ఇస్తున్న శిక్షణ తదితర వివరాలు నమోదు చేయాలనీ తెలిపారు.పాఠశాలల్లో ప్రభుత్వం కల్పించిన అన్ని సౌకర్యాలు,చేపట్టిన వివిధ కార్యక్రమాలు నమోదు చేయాలన్నారు. జిల్లా,రాష్ట్ర, జాతీయస్థాయిలో కేంద్ర బృందం పరిశీలించి పాఠశాలలకు ర్యాంక్ ఇస్తుందని తెలిపారు.ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఇంగ్లీష్, తెలుగుతో పాటు సబ్జెక్టుల్లో మరింతగా రాణించేందుకు బుధవారం బోధన కార్యక్రమం జిల్లా వ్యాప్తంగా అమలు చేయాలని అన్నారు.ఈ బోధనలో భాగంగా ప్రతి బుధవారం గంట పాటు ఏదైనా ఒక సబ్జెక్టు, లైబ్రరీలోని పుస్తకం,ఇంగ్లీష్ నాలెడ్జికి సంబంధించిన పుస్తకాలు వంటివి చదివించాలని సూచించారు.అన్ని పాఠశాలల్లో ఇంగ్లీష్ క్లబ్బులు ఏర్పాటు చేసి ఆంగ్ల విద్య పై విద్యార్థులు పట్టు సాధించేలా చూడాలన్నారు.ప్రభుత్వ విద్యార్థులు ఇంగ్లీష్ సంబంధిత కాంపిటీషన్లో పాల్గొనేలా ప్రోత్సహించాలని సూచించారు.విద్యార్థులకు సందేశాత్మక చిత్రాలు చూపిస్తూ రివ్యూలు రాయించాలని తెలిపారు. తల్లిదండ్రుల సమావేశం ఏర్పాటు చేస్తూ పిల్లల ప్రగతిని వివరించాలని అన్నారు.ఈ సమావేశంలో యూనిసెఫ్ జిల్లా సమన్వయకర్త కిషన్ స్వామి, స్వచ్ఛభారత్ సమన్వయకర్త వేణు ప్రసాద్, విద్యాశాఖ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి,మండల విద్యాధికారులు,ఆంగ్ల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## మున్నూరు కాపు రాష్ట్ర కార్యదర్శికి సన్మానం

కరీంనగర్, ఆగస్టు 12(వాయిస్ టుడే): తెలంగాణ మున్నూరు కాపు సంఘం రాష్ట్ర కార్యదర్శిగా నియమించబడ్డ దామర కొండ సంతోష్ పటేల్ ను ముప్పిడి సునీల్ అధ్యక్షులు మంకమ్మ తోట మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో శాలువతో సత్కరించి సన్మానించారు.ఈ కార్యక్రమంలో సంఘ ప్రధాన కార్యదర్శి కొట్టే చంద్రశేఖర్,కోశాధికారి ఎన్నం దేవేందర్, పల్లె రామచంద్రం, జొన్నలగడ్డ అశోక్ కుమార్,మంగు నరసింహాద్రి,కటకం రాములు,గుర్రాల వెంకటరమణ,కంటే శంకర్, కూరగాయల తిరుపతి, కొత్త శ్రీధర్, జక్కుల మధు,చల్ల కరుణాకర్,నరాల హరికృష్ణ, కంజర్ల రేణుక పాల్గొన్నారు.



## కరీంనగర్‌లో ట్రాఫిక్ పోలీసుల ప్రత్యేక తనిఖీలు

కరీంనగర్,ఆగస్టు12(వాయిస్ టుడే): నగరంలో ట్రాఫిక్ పోలీసులు మంగళవారం భారీ స్థాయిలో ప్రత్యేక వాహన తనిఖీలు నిర్వహించారు.ఈ క్రమంలో చలానాలు పెండింగ్‌లో ఉన్న వందకు పైగా ద్విచక్ర వాహనాలను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. అనంతరం జరిమానాలు వసూలు చేసి యజమానులకు వాహనాలను తిరిగి అందజేశారు.ట్రాఫిక్ నియమ నిబంధనలు కచ్చితంగా పాటించాలని వాహనదారులకు పోలీసులు విజ్ఞప్తి చేశారు.ప్రతి ద్విచక్ర వాహనంపై స్పష్టమైన నంబర్ ప్లేట్ తప్పనిసరిగా ఉండాలని,నంబర్ ప్లేట్ ట్యాంపరింగ్ వంటి అక్రమ చర్యలకు పాల్పడితే కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తనిఖీలు రాబోయే రోజుల్లో కూడా కొనసాగుతాయని,ట్రాఫిక్ క్రమశిక్షణ కోసం ఎలాంటి రాజీ ఉండబోదని ట్రాఫిక్ పోలీసు విభాగం స్పష్టం చేసింది.




## ఉపాధి హామీ సామాజిక తనిఖీ ప్రజావేదిక

### 6 కోట్ల 28 లక్షల రూపాయల పనులు జరిగాయి

### సాంకేతిక కారణాల వల్ల కొన్ని పొరపాట్లను గుర్తించాం: డిఆర్డిఓ శేషాద్రి

వాయిస్ టుడే ప్రకటిది బోయినపల్లి ఆగస్టు 12: ఉపాధి హామీ 16వ విడత సామాజిక తనిఖీ ప్రజా వేదికను రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్పల్లి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించారు. 2024- 2025 లో గ్రామాలలో చేపట్టిన ఉపాధి హామీ పనులపై ఆగస్టు ఒకటి నుండి 10 వరకు మండలంలోని 23 గ్రామాలలో డిఆర్పీలు పనుల పురపాలిపై నివేదిక అందజేయగా మంగళవారం అధికారులు ప్రజావేదిక నిర్వహించారు ఈ కార్యక్రమానికి డిఆర్డిఓ శేషాద్రి, జెడ్పి సీఈవో వినోదులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సంవత్సర కాలంలో జరిగిన పనుల వివరాలను చదివి వినిపించారు. మండలంలో సంవత్సర కాలంలో ఆరు కోట్ల 28 లక్షల పనులు జరిగినట్లు గుర్తించారు. ఈ సందర్భంగా డిఆర్డిఓ మాట్లాడుతూ 2024 25 సంవత్సరంలో 6 కోట్ల 28 లక్షల పనులు చేసినట్లు తెలిపారు ఇందులో వేతనాలు రెండు కోట్ల 94 లక్షల 32000 మెటీరియల్ నాలుగోట్ల 37,300 ఫైర్ వేదనలు 20000 , మెటీరియల్ రెండు కోట్ల 47 లక్షల 8000 ఖర్చు చేసినట్లు తెలిపారు. సామాజిక తనిఖీలు ఉపాధి కూలీ మాస్టర్ పైన సరైన సంతకం ఉందా లేదా అని అలాగే మెజర్మెంట్ ను తనిఖీ చేసి నివేదిక డిఆర్పీలు అందజేశారు తెలిపారు కొన్ని సాంకేతిక కారణాలవల్ల పొరపాట్లు గుర్తించినట్లు తెలిపారు. జరిమాణాలు 4000 రికవరికి 12, 162 చేయాలని ఆదేశించినట్లు తెలిపారు. ప్రతి కూలికి ఉపాధి కల్పించేలా చూడాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జయశీల, డివిఓ రామారావు, అంబుడ్స్ పర్సన్ రాకేష్, ఎస్ ఆర్ పి దేవేందర్, ఏపీవో సరిత, కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్ లు ఉన్నారు

## ఏర్పాటు చేశారు చేతులు దులుపుకున్నారు

### ప్రమాదకరంగా మారిన విద్యుత్ ట్రాన్స్ఫారం

### ఏదైనా ప్రమాదం జరిగితే ఎవరిది బాధ్యత?



వాయిస్ టుడే ప్రతినిధి ఆగస్టు 13 హుస్నాబాద్ ప్రతినిధి: సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో మల్లెచెట్టు చౌరస్తాలో పురపాలక సంఘం కాంప్లెక్స్ ముందు ప్రమాదకరంగా ట్రాన్స్ఫార్మర్ నిర్మించారు కానీ వాటి చుట్టూ ఎలాంటి జాగ్రత్తలు తీసుకోకుండా వదిలేశారు వైర్లు భూమి కిందికి అందుతున్నాయి ఒకవేళ ఆ వైరు ఫెయిల్ అయితే ఎవరైనా ముట్టుకుంటే ప్రమాద సంభవిస్తుంది దీనికి బాధ్యులు ఎవరు అని హుస్నాబాద్ ప్రజలు ప్రశ్నిస్తున్నారు ఇంత ప్రమాదకరంగా ఉన్నా ట్రాన్స్కో అధికారులు కనీసం అటువైపు చూడడం లేదు పురపాలక సంఘం అధికారులు కూడా పట్టించుకోవడం లేదు కాంట్రాక్టర్ ఏర్పాటుచేసి చేతులు దులుపుకున్నాడు దాని చుట్టూ కనీసం రక్షణగా ఏమి ఏర్పాటు చేయడం లేదు ఆ బాక్సను కూడా పైకి ఏర్పాటు చేయడం లేదు బాక్సులను భూమికి అనే విధంగా ఏర్పాటుచేసి తూతూ మంత్రంగా చేతులు దులుపుకున్నారు ఇకనైనా అధికారులు మేల్కొని ప్రజల ఇబ్బంది కలగకుండా ఏదైనా ప్రమాద సంభవించకుండా రక్షణ ఏర్పాటు చేయాలని వెంటనే ట్రాన్స్కో అధికారులు ఆ యొక్క ట్రాన్స్ఫార్మర్ దాని యొక్క ఎత్తును పెంచి దాని చుట్టూ కంచ ఏర్పాటు చేయాలని పట్టణ ప్రజలు కోరుకుంటున్నారు.



## శిథిలమవుతున్న ప్రభుత్వ వెటర్నరీ హాస్పిటల్ పట్టించుకోని అధికారులు

### కూలిపోయే దశలో నిర్మాణం పట్టించుకోనిఅధికారులు

### నూతన భవన నిర్మించాలని పట్టణవాసుల ఆకాంక్ష

వాయిస్ టుడే ప్రతినిధి ఆగస్టు 13 హుస్నాబాద్ ప్రతినిధి : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని పురపాలక సంఘం సమీపంలో దాదాపు చాలా సంవత్సరాల క్రితం పశువుల దావకాన నిర్మించారు కానీ అది ఇప్పుడు శిథిలా వ్యవస్థలో కూలిపోయే స్థితిలో ఉంది అయినా కూడా ప్రభుత్వాలు మారినా కనీసం పట్టించుకున్న పాపాన పోవడం లేదని ప్రజలు వాపోతున్నారు అయితే భవనం కూలిపోయే స్థితిలో ఉంది ప్రజలు తమ పశువులను తీసుకువచ్చే క్రమంలో భవనం ఎప్పుడు కూలిపోతుందని భయాందోళనలో ఉంటున్నారు అంతేకాకుండా వర్షం వచ్చినప్పుడు లోపల నీరు నిలిచి అధ్వానంగా తయారవుతుందని దోమలు ఈగలు విపరీతంగా వ్యాపిస్తున్నాయని ఉద్యోగులు పనిచేయడానికి కూడా ఇబ్బందిగా ఉందని తెలియజేశారు మూగజీవాలకు అవసరమైన వైద్య సేవలు అందించేందుకు ఒక నూతన భవనాన్ని నిర్మించాలని హుస్నాబాద్ పట్టణ ప్రజలు తమ యొక్క ఆకాంక్షను తెలియజేస్తున్నారు అయితే ప్రభుత్వాలు మారుతున్నాయి తప్ప భవనం నిర్మించడం లేదని ఎన్నిసార్లు అధికారులకు చెప్పినా కనీసం పట్టించుకోవడంలేదని చుట్టుపక్కల ప్రజలు తెలిపారు భవనంలోని ఒక్కొక్కసారి పెచ్చులు ఊడి పడుతున్నాయని ఎప్పుడు కూలి పడుతుందో అని ఉద్యోగులు భయం భయంగా తమ పనులు చేసుకుంటున్నారు పశువుల యొక్క ఆరోగ్య నిమిత్తం ఆస్పత్రికి వచ్చే ప్రజలకు కనీస సౌకర్యాలు కూడా లేవు ఇకనైనా మంత్రి పొన్నం ప్రభాకర్ మరియు అధికారులు స్పందించి పశువుల దావకానాను నిర్మించి ప్రజలకు ఉపయోగపడే విధంగాచూడాలని హుస్నాబాద్ పట్టణ ప్రజలు కోరుకుంటున్నారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
బుధవారం, 13 ఆగష్టు 2025

# మున్సిపాలిటీలో ఓ మూలకు పడి ఉన్న తడి చెత్త పొడి చెత్త బకెట్లు

## ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ నిరుపయోగం అవుతున్న తడి చెత్త పొడి చెత్త బకెట్లు



వాయిస్ టుడే ప్రతినిధి ఆగష్టు 13 హుస్నాబాద్ ప్రతినిధి: సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని పురపాలక సంఘం కార్యాలయంలో గత కొన్ని నెలలుగా తడి చెత్త పొడి చెత్త బకెట్లు నిరుపయోగంగా ఓ మూలన పడి ఉన్నాయి మరి పట్టణంలోని వీధుల్లో ప్రజలకు ఉపయోగకరంగా ఉండేందుకు ప్రభుత్వం తడి చెత్త పొడి చెత్త డబ్బాలను పురపాలక సంఘానికి కేటాయించింది కానీ అధికారులు వాటిని పట్టించుకోవడం లేదు గతంలో రోడ్డుపై తడిచేత పొడి చెత్త డబ్బాలో ఉంచడం వలన చిరు వ్యాపారులు మరియు ప్రజలు వాటిని ఉపయోగించుకునేవారు కానీ గత కొద్దిగ నెలలుగా అధికారులు వాటిని తీసుకొని వచ్చి పురపాలక సంఘంలో ఒక మూలన పడి వేసినారు మరి నిరుపయోగంగా ఉన్న తడి చెత్త పొడి చెత్త డబ్బాలు ఎందుకు అలా మూలన పడేశారు పురపాలక సంఘం అధికారులు చెప్పాలని హుస్నాబాద్ పట్టణ ప్రజలు కోరుకుంటున్నారు చాలా వార్డుల్లో చెత్తను ఎక్కడ వేయాలను అర్థం కాక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు కేవలం ఉదయం పూట బండి వచ్చినప్పుడు మాత్రమే ఇంట్ల నుంచి తీసుకువచ్చి చెత్తను వేస్తున్నారు కానీ తడి చెత్త పొడి చెత్త వేరు చేసేందుకు వాడాలలో తడి చెత్త పొడి చెత్త డబ్బాలు లేకపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తడి చెత్తను పొడి చెత్తను చేయాలనే ఉద్దేశంతో ఈ యొక్క డబ్బాలను ప్రతి పురపాలక సంఘానికి కేటాయించారు కానీ హుస్నాబాద్ పురపాలక సంఘం అధికారులు మాత్రం వాటి గురించి మర్చిపోయారు ఇకనైనా అధికారుల స్పందించి ఆ యొక్క తడి చెత్త పొడి చెత్త డబ్బాలను ఉపయోగకరములోకి తీసుకురావాలని హుస్నాబాద్ పట్టణ ప్రజలు కోరుకుంటున్నారు ఈ విషయంలో పురపాలక సంఘ కమిషనర్ చర్య తీసుకొని తడి చెత్త పొడి చెత్త డబ్బాలను వాడవాడలా పెట్టించి ప్రజలకు అందుబాటులో ఉంచే విధంగా చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుకుంటున్నారు.



## అంతర్గత డ్రైనేజీ పనులను వెంటనే పూర్తి చేయాలి

### ఈ వర్షాకాలంలో అంటూ వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలి

### విలేకరుల సమావేశంలో డబ్బికార్

మిర్యాలగూడ ఆగష్టు 12 (వాయిస్ టుడే): మిర్యాలగూడ పట్టణంలో పెండింగ్లో ఉన్న అంతర్గత డ్రైనేజీ పనులను, వాటర్ సప్లై పనులను వెంటనే పూర్తి చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో 17 మున్సిపాలిటీలలో సుమారు 1200 కోట్లతో అంతర్గత డ్రైనేజీ వాటర్ సప్లై పనులను సంవత్సర క్రితం ప్రారంభించారని ఆ పనులు నత్తనడకన సాగుతున్నాయని వెంటనే పూర్తిచేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. మిర్యాలగూడ పట్టణంలో అంతర్గత డ్రైనేజీ పనుల కోసం రోడ్లను తోవ్వారని అలాగే వదిలేయడం వల్ల గుంతల కారణంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. మ్యాన్ హోల్లు రోడ్లపై అడ్డంగా ఉన్నాయని దాని కారణంగా వాహనదారులు ప్రమాదాల గురవుతున్నారని పేర్కొన్నారు. వాటర్ పైప్ లైన్ ల కోసం తవ్వి వదిలేసారని వెంటనే వాటిని పూర్తి చేయాలని కోరారు. ప్రస్తుత వర్షాకాలం నడుస్తున్నందున విష జ్వరాలు ప్రబలకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. దోమలు వ్యాప్తి చెందకుండా పాగింగ్ చేయాలని సూచించారు. పట్టణంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను మున్సిపల్ అధికారులు వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ సమావేశంలో సిపిఎం టూ టౌన్ కార్యదర్శి భావండ్ల పాండు, సిఐటియు జిల్లా నాయకులు గుణగంటి రామచంద్ర, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు పిల్లుట్ల సైదులు, చారి, వాడపల్లి రమేష్ , బాషా తదితరులు పాల్గొన్నారు.

## వాహనంలోనే ప్రసవించిన గర్భిణి

### నల్లగొండ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న శిశువు తల్లి

### 108 సేవల కు ప్రశంసల జల్లు

నాగార్జునసాగర్ ఆగస్టు 12( వాయిస్ టుడే ప్రతినిధి): పురిటి నొప్పులు రావడంతోటి వారి బంధువులు వెంటనే 108 వాహనానికి ఫోన్ చేయగా వెంటనే వాహనం అక్కడ చేరుకొని వారిని ఆసుపత్రికి తరలిస్తుండగానే మార్గమధ్యంలోనే గర్భిణీకి విపరీతమైన నొప్పులు రావడంతోటి 108 సిబ్బంది ఫోన్లో డాక్టర్ను సంప్రదించి ఆమెకు వైద్యం అందించటం తోటి 108 వాహనంలోనే సుఖపరచడం జరిగింది. దీంతో 108 సేవలను పలువురు ప్రశ్నిస్తున్నారు. 108 వాహనం ఈఎంటి రాకేష్ తెలిపిన వివరాల ప్రకారంపెద్దవూర మండల కేంద్రంలోని పరివేదుల గ్రామానికి చెందిన శిరీష భర్త మహేష్ దంపతులు శిరీష నిండు గర్భిణీ కావడంతోటి ఆమెకి నొప్పులు వస్తుందని తోటి వెంటనే 108 కి ఫోన్ చేయడంతో సకాలంలో 108 వాహనం ఇంటికి వచ్చి ఆమెను తీసుకొని నల్గొండలోని ప్రభుత్వ ఆసుపత్రికి వెళుతుండగా మార్గమధ్యంలో విపరీతమైన నొప్పులు రావడంతోటి 108 సిబ్బంది ఆమెకు వైద్య సహాయం అందించి సుఖ కర్పూను చేశారు దీంతో తల్లి శిశువు క్షేమంగా ఉన్నారు అనంతరం అదే వాహనంలో శిశువును తల్లిని నల్గొండ ప్రభుత్వ ఆసుపత్రిలో జాయిన్ చేశారు 108 సేవలకు ఆలూరు ప్రశంసిస్తున్నారు సేవా దృక్పథంలో 108 ముందుంటుందని పలువురు కొనియాడుతున్నారు.

## న్యాయవాదుల విధుల బహిష్కరణ

సుల్తానాబాద్, పెద్దపెల్లి జిల్లా ఆగస్టు-12 వాయిస్ టుడే: ఆసిఫాబాద్ బార్ అసోసియేషన్ న్యాయవాది, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పి.నరహరి పై కొందరు వ్యక్తులు దాడి చేయడాన్ని ఖండిస్తూ ఘటన కు నిరసనగా సుల్తానాబాద్ బార్ అసోసియేషన్ న్యాయవాదులు మంగళ వారం కోర్టు విధులను బహిష్కరించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మేకల తిరుపతి రెడ్డి మాట్లాడుతూ ఇటీవల న్యాయవాదులపై దాడులు ఎక్కువయ్యాయని, న్యాయవాదుల రక్షణ కోసం కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బోయిని భూమయ్య తో పాటు పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న యువ సంకల్ప ఫౌండేషన్ అధ్యక్షులు తుమ్మ రాజ్ కుమార్



సుల్తానాబాద్, పెద్దపెల్లి జిల్లా ఆగస్టు-12 వాయిస్ టుడే: పొట్ట చేత పట్టుకొని రాష్ట్రంగాని , రాష్ట్రం, చత్తీస్ ఘడ్ రాయచూర్ నుండి కుటుంబ సమేతంగా వచ్చి జీవనోపాధి పొందుదాం అనుకుంటే ఇక్కడ జీవన ఉపాధి లేక తినడానికి తిండికి లేక అల్లాడుతూ వారి పిల్లలను రోడ్డు మీద అన్నం పెట్టించండని అడుగుతూ తిరుగుతుండగా సుల్తానాబాద్ లో స్థానికులు యువ సంకల్ప ఫౌండేషన్ అధ్యక్షులు తుమ్మ రాజ్ కుమార్ కు తెలుపగా తక్షణమే స్పందించిన యువ సంకల్ప ఫౌండేషన్ అధ్యక్షులు రాజ్ కుమార్ సుల్తానాబాద్ బస్టాండ్ లో నివాసం ఉన్న వారిని స్వయంగా వెళ్లి వారిది ఏ గ్రామం రాష్ట్రం నుండి వచ్చారని , వారి పరిస్థితులు తెలుసుకొని వారి కుటుంబ సభ్యులకు మొత్తం మందికి కడుపునిండా భోజనం అందించారు. ఈ సందర్భంగా తుమ్మ రాజ్ కుమార్ మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలో ఎవరైనా ఆకలితో ఉన్న వారు మమల్ని సంప్రదిస్తే మేము వారికి ఉచితంగా భోజనం అందిస్తాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో యువ సంకల్ప ఫౌండేషన్ ఉపాధ్యక్షులు కామని రాజేంద్ర ప్రసాద్, ప్రధాన కార్యదర్శి తుమ్మ నిశాంత్ ఫౌండేషన్ సభ్యులు ఆశాడపు క్రాంతి కుమార్, కుర్మ ధీరజ్ తదితరులు పాల్గొన్నారు..

## తోటి ఉద్యోగి పదవి విరమణ సందర్భంగా ఘనంగా సన్మానించిన పోలీసులు



వాయిస్ టుడే ప్రతినిధి ఆగస్టు 13 హుస్నాబాద్ ప్రతినిధి: సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పోలీస్ స్టేషన్ లో హెూంగార్డుగా పనిచేస్తున్న గుజ్జుల వెంకటేశం ఈరోజు పదవి విరమణ చేయగా పోలీస్ స్టేషన్ సిబ్బంది ఆయనను ఘనంగా సన్మానించారు సీఐ శ్రీనివాస్ మాట్లాడుతూ వెంకటేశం 23 సంవత్సరాలుగా పోలీస్ శాఖలో హెూంగార్డుగా సేవలందించారని ఈరోజు పదవి విరమణ చేస్తున్న సందర్భంగా ఆయనను పూలమాలతో శాలువాతో ఘనంగా సన్మానించుకోవడం జరిగిందని తెలియజేశారు పోలీసులు కూడా మేము సైతం అని తోటి ఉద్యోగి పద వి విరమణ చేస్తున్న వెంకటేశంకు కొంత ఆర్థిక సహాయంగా తలా కొంత వేసుకుని ఆ మొత్తాన్ని అతనికి అందజేయడం జరిగింది ఈ సందర్భంగా సిఐ శ్రీనివాస్ మాట్లాడుతూ పోలీస్ కుటుంబ సభ్యులకు ఎవరికి ఏ ఆపద వచ్చినా సమాజానికి ఆపద వచ్చిన ఎల్లప్పుడూ అందుబాటులో పోలీసులు ఉంటారని మేము సైతం అన్ని వర్గాల వారికి అందరికీ సహాయం చేసే విధంగా పనిచేస్తామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ ఎస్సై లక్ష్మారెడ్డి అక్కరపేట ఎస్సై ప్రశాంత్ ఏఎస్ఐలు కానిస్టేబుళ్లు హెూంగార్లు తదితరులు పాల్గొన్నారు.

## ముత్యాలమ్మ జాతరకు రావాలని మంత్రి ఉత్తమ్ కు ఆహ్వానం



హుజూర్ నగర్ ఆగస్టు 12 ( వాయిస్ టుడే ప్రతినిధి): హుజూర్ నగర్ పట్టణంలో ఈ నెల 17 ,18 ,21 తేదీలలో జరగనున్న ముత్యాలమ్మ జాతరకు రావాలని కోరుతూ మంగళవారం హుజూర్ నగర్ శాసనసభ్యులు రాష్ట్ర నీటి పారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కి ముత్యాలమ్మ జాతర నిర్వహణ కమిటీ ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ... హుజూర్ నగర్ లో జరిగే ముత్యాలమ్మ జాతరకు తప్పక వస్తానని హామీ ఇచ్చారు. దేవాలయ అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు.



## త్రాగునీరు, పారిశుద్ధ్యంపై అధికారులు ద్రుష్టి సారించాలి

**– ప్రజాసంఘాల పట్టణ మహాసభలను జయప్రదం చేయండి**

**– 16న ఏఐకెఎస్ పట్టణ మహాసభ**

**– సిపిఐ పట్టణ కార్యదర్శి కంచర్ల జమలయ్య**

భద్రాద్రి కొత్తగూడెం/వాయిస్ టుడే : కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలో త్రాగునీటి సమస్య, పారిశుద్ధ్యంపై అధికారులు ప్రేత్యేక ద్రుష్టి సారించి శాశ్వత పరిస్కారం చూపాలని, శంకుస్థాపనలు పూర్తయిన రోడ్లు, డ్రైన్లు, ప్రభుత్వ భవనాలను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని సిపిఐ కొత్తగూడెం పట్టణ కార్యదర్శి కంచర్ల జమలయ్య అధికారులను కోరారు. సిపిఐ జిల్లా కార్యాలయం 'శేషగిరిభవన్'లో మంగళవారం జరిగిన సిపిఐ కొత్తగూడెం పట్టణ ముఖ్య నాయకుల సమావేశంలో అయన మాట్లాడుతూ వర్షాలు కురుస్తుండటంతో పారిశుద్ధ్యం లోపించి ప్రజలు అనారోగ్యం భారినపడే ప్రమాదం ఉందని తక్షణమే అధికారులు ప్రత్యేక డ్రైవులు ముమ్మరంగా చేపట్టాలని, పట్టణంలో త్రాగునీటి సమస్య ఉన్న వార్డులు, బస్తీలను గుర్తించి సమస్యకు పరిష్కరించాలన్నారు. ఈనెల 16న కొత్తగూడెం పట్టణ ఏఐకెఎస్ మహాసభ నిర్వహిస్తున్నామని, పట్టణపరిధిలోని రైతులు పాల్గొనాలని సూచించారు. దీంతోపాటు యువజన, విద్యార్థి, గిరిజన సమాఖ్య, ఏఐటీయూసీ పట్టణ మహాసభలు నిర్వహించబోతున్నామని, ఈ మహాసభలను ఆయా సంఘాల పట్టణ బాధ్యులు విస్తృతంగా ప్రచారం నిర్వహించి సభలను విజయవంతం చేయాలనీ సూచించారు. గెద్దాడు నగేష్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో నాయకులు మాచర్ల శ్రీనివాస్, నేరెళ్ల రమేష్, భూక్యా శ్రీనివాస్, నిమ్మగడ్డ వెంకటేశ్వర్రావు, తదితరులు పాల్గొన్నారు.



## నిబంధనల మేరకు ఇంటి నిర్మాణం చేపట్టాలి

రాయికల్( వాయిస్ టుడే): ప్రభుత్వ నిబంధనల మేరకు ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు ఇంటిని నిర్మించుకోవాలని మున్సిపల్ మేనేజర్ వెంకట్ అన్నారు. మంగళవారం రాయికల్ పట్టణంలోని ఒకటవ వార్డులలో నిరుపేద కుటుంబానికి చెందిన భారతం దేవమ్మ ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గు పోసి,ఆన్లైన్ చేశారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు వారు సూచించిన స్థలాన్ని చదును చేసి ఇంటి నిర్మాణం చేపట్టేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. ప్రతి లబ్ధిదారులు 400 స్క్వేర్ ఫీట్స్ కు తగ్గకుండా 600 స్క్వేర్ ఫీట్స్ కు పెరగకుండా ఇంటి నిర్మాణం చేపట్టాలని పెరగకుండా ఇంటి నిర్మాణం చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ బి.వెంకటి,హౌసింగ్ ఎ.ఇ పి. తిరుమల,మున్సిపల్ సిబ్బంది రజాక్,గంగారెడ్డి, శేఖర్ నరేష్ వార్డు కమిటీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ వార్డ్ ఇంచార్జ్ మొహమ్మద్ షాకీర్ బొద్దుల శివ కుమార్ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంకు ఇసుక రవాణ అనుమతి ఇవ్వాలి



రాయికల్( వాయిస్ టుడే): రాయికల్ మండలం వ్యాప్తంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక కు ప్రస్తుతం అధిక రేట్లు పెరగడంతో లబ్దిదారులకు అందని ద్రాక్షగా మారుతుంది అని ఆర్టిఐ సంరక్షక్ మండల అధ్యక్షులు తునికి నాగరాజు అన్నారు ఆయన తాహసిల్దార్ కు వినతి పత్రం సమర్పించిన అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వం కేటాయించిన తక్కువ ధరకు ఇసుక అందడం లేదు దాంతో లబ్ధిదారుల బడ్జెట్ సరిపోవడం లేదని అందువలన అనేక ఇక్కట్లు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే స్పందించి ప్రభుత్వం పేర్కొన్నట్లుగా ఇసుక రవాణ కు అనుమతులు మంజూరు చేయవలసిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు.



## సాగర్ ప్రాజెక్టుకు భారీగా కొనసాగుతున్న వరద ఉధృతి

**ప్రాజెక్టు18 క్రస్ట్ గేట్ల ద్వారా,144864,వేల క్యూసెక్కులు నీరు దిగువకు విడుదల**

**ప్రాజెక్టుకు ఇన్ ఫ్లో,186258 క్యూసెక్కులు,**

**ఔట్ఫ్లో 186258,క్యూసెక్కుల నీరు దిగువకు విడుదలవుతుంది**

**పాల పొంగుల కృష్ణమ్మ దిగువకు పరుగులు**

నాగార్జునసాగర్ ఆగస్టు12 (వాయిస్ టుడే ప్రతినిధి): నాగార్జునసాగర్ ప్రాజెక్టు భారీగా వరద ఉధృతి కొనసాగుతుంది,మంగళవారం సాయంత్రానికి శ్రీశైలం నుంచి సాగర్ ప్రాజెక్టుకు ఇన్ ఫ్లో,186258 క్యూసెక్కులు, నీరు కొనసాగుతుంది,ప్రాజెక్టు18 ప్రధాన రేడియల్ క్రస్ట్ గేట్లు ఐదు అడుగుల మేర ఎత్తి 144864 క్యూసెక్కుల నీటిని దిగువకు విడదాల చేస్తున్నారు,ప్రాజెక్టుకు ప్రస్తుతం ఇన్ ఫ్లో 186258,క్యూసెక్కుల నీరు కొనసాగుతుండగా,ఔట్ఫ్లో 186258, క్యూసెక్కుల నీరు,మొత్తం అదే విధిగా దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు,కాగా ప్రస్తుత నీటిమట్టం589.50 అడుగులకు చేరుకుంది,ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి సామర్థ్యం 312.0450 టీఎంసీలు కాగా ప్రస్తుతం 310.5510,టీఎంసీల నీరు నిల్వ ఉంది,సాగర్ నుంచి కుడి కాల్వ ద్వారా 7086,క్యూసెక్కులు,ఎడమ కాల్వ ద్వారా 3788,క్యూసెక్కులు,మెయిన్ పవర్ హౌస్ ద్వారా 28420, క్యూసెక్కులు ఎస్ఎల్బీసీ ద్వారా1,800 క్యూసెక్కులు ,ల్ఎల్సీ నుంచి 300 క్యూసెక్కులు ప్రాజెక్టు డైరెక్టుగా173284, క్యూసెక్కులను విడుదల చేస్తున్నారు.

# హత్య కేసులో వ్యక్తికి జీవిత ఖైదు

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఆగస్టు 12: హత్య కేసులో వ్యక్తికి జీవిత ఖైదు విధిస్తూ భద్రాద్రికొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ మంగళవారం తీర్పు చెప్పారు. కేసు వివరాలు ఇలా ఉన్నాయి అశ్వారావుపేట పోలీస్ స్టేషన్ పరిధి తిరుమలకుంట నివాసి లింగాల జయలక్ష్మి తన ఫిర్యాదులో తన భర్త ఆర్.ఎం.పీ. డాక్టర్గా లింగాల చక్రధరరావు పని చేస్తున్నాడని, 2022 డిసెంబర్ 08న దురదపాడు (గ్రా) నుండి ఫోన్ వచ్చినదని, పేషెంట్ వైద్యం చేయడానికి వెళుతున్నానని తనకు వరుసకు కోడలైన దాసరి రమణకు చెప్పి బయటకు వెళ్లాడని తాను సాయంత్రం ఇంటికి రాగా చెప్పినది. ఆ రాత్రికి నేను ఫోన్ చేయగా నేను వచ్చేసరికి రాత్రి అవుతుంది మీరు తిని పడుకోండి అని చెప్పారని, ఆ తర్వాత కూడా రెండుసార్లు ఫోన్ చేస్తే తను ఎత్తలేదని, ఇంటికి కూడా రాలేదని. 2022 డిసెంబర్ 9న రెండు సార్లు కాల్ చేశాను, లిఫ్ట్ చేయలేదు. పక్కింటి పరికల చేను రామా నా భర్తకు కాల్ చేయగా ఎవరో లిఫ్ట్ చేసి, మందులు కొనడానికి భద్రాచలం వెళ్ళాడని చెప్పారు. నేను భయం వేసి నా కూతురు బండి ప్రభావతికి ఫోన్ చేయగా, నా వద్దకు వచ్చినది. వినాయకపురం లోని గుగ్లోత్ వెంకటేశ్వరరావు జీడి మామిడి తోట ముందున్న పొలానికి వెళ్ళే దారిలో మృతదేహం ఉందని వార్త వాట్సాప్ గ్రూప్లో రావడంతో నా కుమారుడు విజయబాలు హైదరాబాద్ నుండి వాట్సాప్ ద్వారా నా కూతురికి చెప్పడంతో, నా కూతురు నాకు చెప్పకుండా ఆటోలో 11 గంటలకు మృతదేహం వద్దకు తీసుకెళ్లగా ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు కుడి భుజం నుండి పదునైన ఆయుధంతో నరికి చంపిన గుర్తులు ఉన్నాయని, వారిపై తగిన చర్య తీసుకొమ్మని అప్పటి అశ్వారావుపేట సబ్ఇన్స్పెక్టర్ బి. రాజేష్ కుమార్కు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకున్నారు. తదుపరి నాగరాజు సర్కిల్ ఇన్స్పెక్టర్, బి. బాలకృష్ణ సర్కిల్ ఇన్స్పెక్టర్లు దర్యాప్తు అనంతరం కోర్టులో అశ్వారావుపేట మండలం తుమ్మలకుంట నివాసి షేక్ నసీర్ ఏ నజీర్ ఏ థంగ్లి అట్టి హత్య చేశాడని, అప్పటి ఇన్స్పెక్టర్ బి. బాలకృష్ణ కోర్టులో ఛార్జ్షీట్ దాఖలు చేశారు. కోర్టులో 22 మంది సాక్షుల విచారణ అనంతరం ఇరు పక్షాల వాద, ప్రతి వాదనలు విన్న తదుపరి షేక్ నజీర్పై హత్యా నేరము రుజువు కాగా జీవిత ఖైదు, రూ.1000/- జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ను పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి.వి.డి. లక్ష్మి నిర్వహించారు. అశ్వారావుపేట సబ్ఇన్స్పెక్టర్ వై. రాజు, కోర్టు నోడల్ ఆఫీసర్ డి. రాఘవయ్య, లైజన్ ఆఫీసర్ ఎన్. వీరబాబు, (కోర్టు డ్యూటీ ఆఫీసర్) పిసి బి. నాగేశ్వరరావు లు సహకరించారు.